PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 19.07.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 07 పేజీలు : 12, వెల : ₹ 4


Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
CARE SUPER SPECIALITY DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com

## తెలంగాణపై... గన్‌లా పేలిన కిరణ్



### తెలంగాణవాదులకు విలన్ సమైక్యాంధ్రులకు హీరో

ఆయన పరిపాలనలో విఫలమై వుండొచ్చు... పథకాలను అమలు చేయడంలో వెనకబడిపోవచ్చు. తన పార్టీ వారినే అదుపులో వుంచుకోలేక చేతులెత్తేయవచ్చు... ప్రతి అంశానికి అధిష్టానంపై ఆధారపడుతూ వుండొచ్చు... కాని రాష్ట్రం విభజన విషయంలో మాత్రం ఆయన దృఢవైఖరి, పట్టుదల, మొండితనం అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నాయి. ఒక్కోసారి ఆయన మూర్ఖత్వం, మాట విననితత్వమే ఆయనకు మంచి చేస్తుందనిపిస్తుంది. ఆ మొండిఘటం ఎవరో కాదు... మన ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డే.

తెలంగాణ విషయంలో కిరణ్ అనుసరిస్తున్న దృఢవైఖరి ఆయనను తెలంగాణ ప్రజల దృష్టిలో విలన్‌గాను, సీమాంధ్రప్రజల మనసుల్లో హీరోగానూ నిలబెడుతున్నాయి. తెలంగాణ సమస్యపై ఇటీవల జరిగిన కాంగ్రెస్ కోర్‌కమిటీ భేటీకి కిరణ్, దామోదర రాజనరసింహ, బొత్స సత్యనారాయణలు రూట్‌మ్యాప్‌లతో హాజరుకావడం జరిగింది. తన రూటుమ్యాప్ మీద కిరణ్ గట్టిగా నిలబడ్డాడు. వై.యస్. చనిపోయాకే తెలంగాణ సమస్య పెద్దదైందని, ఆయనే వుండుంటే ఈ సమస్య అసలు వుండేది కాదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పాడు. తన రూట్‌మ్యాప్‌లో ఆయన నక్సలిజం సమస్యను ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే చిన్నరాష్ట్రాలుగా ఏర్పడ్డ ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలలో నక్సల్స్ సమస్య అధికంగా వుంది. ఖమ్మం, విశాఖ జిల్లాలు ఈ రాష్ట్రాల సరిహద్దుల్లోనే వున్నాయి. రాష్ట్రాన్ని రెండుగా విభజిస్తే మళ్ళీ మావోయిస్టులు విజృంభించే అవకాశాలున్నాయి. మా రాష్ట్రంలో నక్సలిజాన్ని తుడిచిపెట్టడానికి పాతికేళ్లు పట్టింది. 1968 నుండి 2013వరకు మావోయిస్టులకు సంబంధించి 16400 హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీటిలో 3062మంది మరణించగా వీరిలో 515మంది రాజకీయనాయకులు, 599మంది పోలీసులు వున్నారు. మావోయిస్టు ఉద్యమంలో అగ్రనేతలు ఎక్కువమంది తెలంగాణవాళ్లే! ఇప్పుడు ఉద్యమంలో తెరవెనుక పాత్ర పోషిస్తున్నది కూడా వాళ్లే! రాష్ట్రాన్ని ఇప్పుడు రెండుగా విభజిస్తే నక్సలిజానికి ప్రాణం పోసినట్లేనని ఆయన వాదించారు. నక్సలిజం తర్వాత సాగునీటి సమస్యను కిరణ్ ఎక్కువగా ప్రస్తావించారు. ఇరుప్రాంతాలకు సాగునీళ్లు, తాగునీళ్లు అందించే శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్‌ల వద్ద (మిగతా 10వ పేజీలో)

## సోమిరెడ్డి స్పీడ్‌కు.. బాబు బ్రేకు!

- రూటు మారింది... మాటా మారింది!



రాష్ట్రంలో పార్టీలకతీతంగా సమైక్యాంధ్ర ఉగ్రవాదుల బృందం ఒకటుంది. లగడపాటి రాజగోపాల్, టి.జి.వెంకటేష్, ఆనం వివేకానందరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, శైలజానాథ్‌లు ఈ సమైక్యాంధ్ర ఉగ్రవాదుల శిబిరంలో ముఖ్యులు. తెలంగాణ నాయకుల ఆరోపణలకు ధాటీగా ధీటుగా సమాధానం చెబుతూ వస్తున్నది వీళ్లే! తమ పార్టీ అధిష్టానాల నిర్ణయాలు ఏవైనా వీళ్ల మాత్రం సమైక్యాంధ్ర విషయంలో గట్టిగా మాట్లాడుతుండే వాళ్లు. తెలుగుదేశంపార్టీలో అయితే సమైక్యాంధ్రకు మద్దతుగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వాయిస్ బలంగా వినపడుతుండేది.

కాని ఆ వాయిస్‌కు కూడా తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు బ్రేకు వేసినట్లుగా తెలుస్తుంది. సమైక్యాంధ్రకు మద్దతుగా ఎటువంటి వాగ్యుద్ధం చేయొద్దని చంద్రబాబు గట్టిగా హెచ్చరించడంతో సోమిరెడ్డి సమైక్యాంధ్ర విషయంలో ఒక్కసారిగా 'యు'టర్న్ తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈమధ్య ఒక టీవీ చర్చావేదికలో సోమిరెడ్డి సమైక్యాంధ్ర విషయంపై బలంగా వాదించాడు. రాష్ట్రం సమైక్యంగా వుండాలని, తెలంగాణ ఏర్పాటు అవసరం లేదని మాట్లాడాడు. టీవీలలో ఇది చూసిన తెలంగాణ తెలుగుదేశం నాయకులు చంద్రబాబుకు ఫిర్యాదు చేసారు. మీరేమో తెలంగాణకు అనుకూలంగా తీర్మానం చేసారు. ఆయనేమో పొలిట్‌బ్యూరో సభ్యుడి హోదాలో తెలంగాణను వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణను తెలుగుదేశంపార్టీ వ్యతిరేకిస్తున్నట్లా? ఆమోదిస్తున్నట్లా? ఏదో ఒకటి చెప్పండని చంద్రబాబునే నిలదీసారు. (మిగతా 10వ పేజీలో)

ఆతిథ్య రంగంలో ఆణిముత్యం...



Hotel Yesh Park
23/1184, Sodhan Nagar, Beside R.T.C. Bus Stand, Nellore.
Ph: 0861-2356007,8,9,10, Cell : 8008500349.

హోటల్ యష్ పార్క్
ఇప్పుడు నెల్లూరులో...
జూలై 15 సోమవారం జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని
ఆశీర్వదించిన అతిథులకు, అతిరథులకు, ఆత్మీయులకు
మా కృతజ్ఞతాంజలి.
మీ సేవలో...
రమ్య వసుంధర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రై.లి.



- స్టాండర్డ్ డీలక్స్ రూమ్స్
- సుపీరియర్ రూమ్స్
- స్వీట్ రూమ్స్



• 24 Hrs Room Service • Wi-Fi in Public Areas • Travel Desk • Foreign Exchange • Doctor on Call

The Mint Multicuisine Restaurant — Lotus Conference Hall — SENATE Board Room — COFFEE SHOP





వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి రాష్ట్రస్థాయి నాయకులుగుని చెప్పుంటున్న మేకపాటి సోదరులకు ఈ పంచాయితీ ఎన్నికలు అత్యంత కీలకం కానున్నాయి. వారి సత్తాకు అగ్నిపరీక్షగా మారనున్నాయి.



## పంచాయితీలో అయినా... పరువు నిలుపుకుంటారా?

ఇప్పటికే సహకార ఎన్నికలలో మేకపాటి సోదరుల సగం పరువుపోయింది. తమ సొంత మండలం మర్రిపాడులో వున్న బూదవాడ, భీమవరం సొసైటీలను కూడా వారు గెలిపించుకోలేకపోయారు. ఇప్పుడు సొంత మండలంలో పంచాయితీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారి మీద వుంది. మరోపక్క మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ మండలంలో మెజార్టీ పంచాయితీలను చేజిక్కించుకోవాలని పట్టుదలతోవున్నారు. మేకపాటి సొంత గ్రామం బ్రాహ్మణపల్లెలోనే కాంగ్రెస్ తరపున గట్టి అభ్యర్థిని రంగంలోకి దించారు. ఇక కంపసముద్రం, బూదవాడ, భీమవరం, పొంగూరుకండ్రిక, నందవరం, ఏపిలగుంట, కృష్ణాపురం, మర్రిపాడు, డి.సి.పల్లి, కేతిగుంట, బాట, సింగనపల్లి, తిక్కవరం, కదిరినాయుడుపల్లి, కదిరనేనిపల్లి, చిన్నమాచనూరు పంచాయితీలలో ఇరువర్గాల మధ్య గట్టిపోటీ నెలకొనివుంది. ఇవి స్థానిక ఎన్నికలు కావడంతో పెద్దగా పార్టీల ఫీలింగ్ కనిపించడం లేదు. కాబట్టి ప్రజలలో జగన్ ప్రభావం ఈ ఎన్నికలలోనూ పనిచేయకపోవచ్చు. సొంత మండలంలో ఈసారి మెజార్టీ పంచాయితీలు గెలిపించుకోకపోతే పార్టీలో మేకపాటి సోదరుల ప్రతిష్ఠ మరికొంత డౌన్ అయినట్లే!

## సమైక్యాంధ్ర సత్తా చాటుదాం!

### - సదస్సులో ఎమ్మెల్యేల పిలుపు



సమైక్యాంధ్ర కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని, రాజీనామాలకు కూడా వెనకాడబోమని, పట్టువిడుపులు వద్దు మనకు సమైక్యమే ముద్దు... అందరూ కలసి కదం తొక్కుదాం... ముందుకుసాగండి అంటూ సమైక్యాంధ్ర సదస్సు నుంచి నెల్లూరుజిల్లా ప్రజలకు నెల్లూరురూరల్, నగర శాసన సభ్యులు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, వివిధ రాజకీయపార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరులోని మినీబైపాస్‌రోడ్డు వద్దనున్న కల్యాణ మండపంలో సమైక్యాంధ్ర జేఏసీ ఆధ్వర్యంలో అవగాహనసదస్సు జరిగింది. ఈ సదస్సుకు సమైక్యాంధ్ర విద్యార్థి జేఏసీ రాష్ట్రకన్వీనర్ కృష్ణయాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చేందుకు ఒప్పుకోమని, ఎన్టీఆర్, వైయస్సార్, కిరణ్‌కుమార్ పుణ్యమా అని తెలంగాణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. తెలంగాణ జిల్లాల్లో ఈమధ్యకాలంలో చాలా అంశాలలో, ఏడు, ఎనిమిది స్థానానికి వెళితే మనం 18వ స్థానానికి పడిపోయామన్నారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితుల్లో రాజీనామాలకు వెనుకాడనని సమైక్యాంధ్ర ధ్యేయంగా ముందుకు పోతామన్నారు. ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాజీనామాకు తాను వెనుకాడనని ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనన్నారు. టిడిపి నగర అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీల పరంగా నిర్ణయాలు ఎలా ఉన్నా సమైక్యాంధ్ర కోసమే తాము కట్టుబడి ఉంటామన్నారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి అధ్యక్షుడు చాట్ల నరసింహారావు మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితుల్లో అందరూ సమైక్యగళం చాటుకోవాలన్నారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు.

## మేజర్ స్థానాలలో మెగాఫైట్



పంచాయితీ పోరు రసవత్తరంగా మారింది. ఈ నెల 23న ఎన్నికలు జరుగనున్న కావలి, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లలో వాతావరణం టెన్షన్‌గా మారింది. ముఖ్యంగా మేజర్ పంచాయితీలలో ముఖాముఖీ పోరు రంజుగావుంది. గ్రామాలలో కక్షలకు, కార్పణ్యాలకు దారితీసే ఎన్నికలు కావడంతో పోలీసుయంత్రాంగమంతా అప్రమత్తంగా వుంది. ముందుగా సమస్యాత్మక గ్రామాలను గుర్తించి బందోబస్తును పటిష్ఠం చేస్తున్నారు.

కావలి, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లలో పలు మేజర్‌పంచాయితీలు ఇరు వర్గాలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ప్రతి గ్రామంలోనూ రాజకీయంగా కాంగ్రెస్, తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలున్నప్పటికీ పంచాయితీ ఎన్నికలొచ్చే సరికి రెండు వర్గాలే పోటీపడుతున్నాయి. ఎక్కువ పంచాయితీలలో కాంగ్రెస్, తెలుగుదేశంతో జతకట్టి ఉమ్మడి అభ్యర్థులను నిలబెట్టాయి. ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో ఉదయగిరి, వింజమూరు, దుత్తలూరు సీతారాంపురం, వరికుంటపాడు, కలిగిరి, జలదంకి, కొండాపురం పంచాయితీలలో ముఖాముఖి పోటీ నెలకొంది. ఇక్కడ మేకపాటి, కంభం వర్గాలు కొన్ని పంచాయితీలలో, మేకపాటి, బొల్లినేని వర్గాలు మరికొన్ని పంచాయితీలలో తలపడుతున్నాయి. ఆత్మకూరు నియోజకవర్గపరిధిలో ఆత్మకూరు మున్సిపాల్టీ కావడంతో పంచాయితీ ఎన్నికలు లేవు. మర్రిపాడు మండలంలో మంచి టెన్షన్ వాతావరణం వుంది. ఇది మేకపాటి సోదరుల సొంత మండలం కావడంతో వాళ్లు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. అదే సమయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని మండలం కావడంతో ఆయన అంతకంటే సీరియస్‌గా తీసుకుని ఈ మండలంలోని పంచాయితీలలో కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. అనంతసాగరం, ఏ.ఎస్.పేట మండలాలలోని పలు పంచాయితీలలో కూడా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనివున్నాయి.

తొలివిడత ఎన్నికలు జరిగే ప్రాంతంలో ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు, సీతారాంపురం, వరికుంటపాడు, పెద్దిరెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, నందవరం, పోలంగారిపల్లె, సంగం, కోలగట్ల, మహిమలూరు, రామస్వామిపల్లి, చెర్లోయడవల్లి, వాసిలి, ఏ.ఎస్.పేట, బిట్రగుంట,

(మిగతా 10వ పేజీలో)



## అల్లాడుతున్న అభ్యర్థులు


### తడిసి మోపెడవుతున్న ఖర్చు

స్థానిక సంస్థలలో పోటీలో వున్న అభ్యర్థులు మందుబాబులను మేపలేక చస్తున్నారు. పొద్దుపొడిచింది మొదలు సీసాలమూతలు విప్పడమే పనిగా పెట్టుకున్నారు. ఎన్నికలలో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మి నాలుగు రూపాయలు సంపాదిద్దామనుకున్న మద్యం వ్యాపారుల ఆశలపై ఎన్నికల సంఘం నీళ్లు చల్లింది. వైన్‌షాపుకు ఈ నెలకు ఇంత అని రేషన్ కేటాయించడంతో అన్ని వైన్‌షాపులలో స్టాక్ అయిపోవచ్చింది. డబ్బులు పెట్టినా కొన్నిచోట్ల మద్యం దొరకని పరిస్థితి వస్తుంది. ఎన్నికలు ముగిసేదాకా మద్యం అవసరం కాబట్టి దొంగచాటుగా చీప్‌లిక్కర్‌ను దిగుమతి చేస్తున్నట్లు తెలుస్తుంది.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి గ్రామాలలో మద్యం జాతర మొదలైంది. అయితే 23వ తేదీ ఎన్నికలు జరిగే పంచాయితీలలో అభ్యర్థులు ధన్యులు. ఆరోజుతో వారికి మందు పోయించే బాధ తప్పుతుంది. కాని 27వ తేదీ, 31వ తేదీ ఎన్నికలు జరిగే నెల్లూరు, గూడూరు, నాయుడుపేట డివిజన్‌లలోని పంచాయితీ అభ్యర్థులకే ఖర్చు తడిసి మోపెడు కానుంది. మందుబాబులకు పీకలదాకా తాగించలేక ఈ ఎన్నికలు ఎప్పుడు అయిపోతాయిరా దేవుడా అని వాళ్లు మొరపెట్టుకుంటున్నారు.



## 'క్యాప్'ను చూస్తాడా?






ప్రతి మనిషికి కూడా వృత్తి, ప్రవృత్తి అని రెండు వుంటాయి. వ్యాపారం చేసేవాళ్లకు వ్యాపారం, ఉద్యోగం చేసేవాళ్లకు ఉద్యోగం, వ్యవసాయం చేసేవాళ్లకు వ్యవసాయం... ఇలా ఏ రంగాన్ని నమ్ముకుని బ్రతికేవాళ్లకు ఆ రంగం వృత్తి. ఇక ప్రతి మనిషికి ఒక వ్యాపకం వుంటుంది. వాటిలో ఎక్కువగా సమాజసేవ ఇమిడివుంటుంది.

గత ఎస్పీ బి.వి.రమణకుమార్ వృత్తిపరంగా పోలీసుశాఖలో ఉన్నతాధికారి. ప్రవృత్తి పరంగా మానవతావాది. సమాజానికి తనవంతు సాయమేదో చేయాలనుకున్నారు. ఆయన నెల్లూరు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కొత్తల్లోనే క్యాప్(చైల్డ్ అండ్ పోలీస్) ప్రాజెక్టును చేపట్టాడు. బోడిగాడితోటలో చదువు, సంధ్య లేకుండా చెడువ్యసనాలకు బానిసలై తమ బ్రతుకులను, భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్న చిన్నారులను చూసి ఆయన మనసు చివుక్కుమంది. ఆయనలోని మానవత్వం మేల్కొని వారి కోసం ఏదో ఒకటి చేయమని ప్రోత్సహించింది. ఈ పరంపరలోనే ఆయన 'క్యాప్' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. డిజిపి అయ్యాక తొలిసారిగా నెల్లూరుకొచ్చిన దినేష్‌రెడ్డి చేతనే ఆ 'క్యాప్' ప్రాజెక్టును ప్రారంభింపజేసారు. ఒక మానవతావాదిగా ఆయన చేసిన పని ఇంతవరకు బాగానే వుంది. 'క్యాప్' ప్రాజెక్టుకు ఒక సిస్టం, ఒక మేనేజ్‌మెంట్‌ను ఏర్పాటుచేసి, అప్పుడప్పుడు ఆయన దానిని స్వయంగా పర్యవేక్షిస్తుండుంటే సరిపోయేది. కాని ఆయన వృత్తి, వ్యాపకం అంతా కూడా 'క్యాప్' అయిపోయింది. రోజులో ఒకపూట 'క్యాప్'లోనే కూర్చునేవాడు. ఒక వార్డెన్ చూడాల్సిన బాధ్యతను ఆయన చూడటమంటే... విమానాలు తోలే పైలట్ చేత ఆటో తోలించడం అవుతుంది. ఆయన క్రింద ఇద్దరు ఏఎస్పీలు, నాలుగు సబ్‌డివిజన్‌ల డిఎస్పీలు, సిఐలు, 46మండలాల ఎస్ఐలు, వేలాదిమంది సిబ్బంది... ఇంతపెద్ద వ్యవస్థ ఆయన చేతుల్లో వుంటే, ఆయన ఆ వ్యవస్థను వదిలేసి క్యాప్‌కే ఎక్కువ సమయం కేటాయించేవాడు. ఈ 'క్యాప్' మీద ప్రచారం ఎక్కడిదాకా పోయిందంటే ఎస్పీతో పని చేయించుకోవాలంటే 'క్యాప్'ను పొగిడితే చాలు అన్నట్లు పోలీసు అధికారులే మాట్లాడుకోసాగారు. జిల్లాకు ఏ వివిఐపి వచ్చినా రమణకుమార్ వారికి 'క్యాప్'ను చూపించేవాడు. 'క్యాప్' ప్రాజెక్ట్ సుప్రీం న్యాయమూర్తుల ప్రశంసలు కూడా అందుకుంది.

ప్రవృత్తిపరంగా సేవాదృక్పథంతో ఆయన చేసినపని అభినందనీయమే. క్యాప్‌కు మంచి పునాది వేసాడు. దానికి నిధులు కూడా ఏర్పాటు చేసాడు. అక్కడి పిల్లలకు నిజంగా ఆయన దేవుడే. అయితే వృత్తిపరంగానే ఆయన విఫలమయ్యాడు. జిల్లాలో శాంతిభద్రతలు ఘోరంగా దెబ్బతిన్నాయి. దొంగతనాలు విచ్చలవిడిగా జరిగాయి. పోలీసుల్లో జవాబుదారితనం లేకుండాపోయింది. చివరకు ప్రజాప్రతినిధులే బహిరంగంగా ఎస్పీపై విమర్శలకు దిగడం చూసాం.

బి.వి.రమణకుమార్ సృష్టించిన 'క్యాప్' భవిష్యత్ ఇప్పుడు ఎస్పీ రామకృష్ణ చేతుల్లోవుంది. మంచి పని అనేది ఎవరుచేసినా ప్రోత్సహించడంలో తప్పులేదు. అయితే ఎస్పీ విధి అనేది ఒక జిల్లా ప్రజల శాంతిభద్రతలతో కూడుకున్నది. ఒక ఎస్పీ సమయం ఎంతో విలువైంది. ప్రతి సెకను కూడా ప్రజల కోసమే వెచ్చించాల్సివుంది. ఒకే అంశం కోసం గంటల సమయం కేటాయించుకుంటూ పోతే తన వృత్తికి ఎస్పీ న్యాయం చేయలేడు. కాబట్టి 'క్యాప్'ను కొనసాగిస్తూనే, పోలీసు శాఖ పరంగా పనితీరుకే ప్రస్తుత ఎస్పీ ప్రాధాన్యతనివ్వాల్సివుంది.

గత కొన్నేళ్లుగా జిల్లాలో పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. పనితీరే ప్రశ్నార్థకంగా మారింది. గాడితప్పిన ఈ వ్యవస్థను కొత్త ఎస్పీ దారిలో పెట్టాల్సివుంది.

PDF Compressor Free Version



# డా॥ బెజవాడ గోపాలరెడ్డి అవార్డు అందుకోనున్న

## అసమాన ప్రతిభాశాలి నెల్లూరు ఆడపడుచు...

## పద్మశ్రీ శాంత సిన్హా



*నెల్లూరుజిల్లా గర్వించే నేతగా ఎదిగిన డా॥ బెజవాడ గోపాలరెడ్డి గారి పేర ఏర్పాటుచేసిన "డా॥ బెజవాడ గోపాలరెడ్డి అవార్డు" అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారి ప్రతి యేడాది ఒక మేధావిని వరిస్తోంది. **1998** నుండి **15** సంవత్సరాలుగా ఇప్పటికి **16**మంది ఈ అవార్డులను అందుకున్నారు. ఈ యేడాది ప్రముఖ సంఘసేవకురాలు, సామాజిక కార్యకర్త, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రాజకీయ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా వున్న పద్మశ్రీ శాంత సిన్హాను ఈ అవార్డుకు కమిటీ ఎంపిక చేసింది.*

నెల్లూరుజిల్లాకు చెందిన సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులు, రాజకీయ శాస్త్రవేత్త, పద్మభూషణ్ మామిడిపూడి వెంకటరంగయ్య గారి మనుమరాలు, ప్రముఖ ఆడిటర్, పార్లమెంటుసభ్యులు మామిడిపూడి ఆనందం కుమార్తె శ్రీమతి శాంత సిన్హా, ఉస్మానియా యూనివర్శిటీ నుండి 1972లో రాజకీయ శాస్త్రంలో యం.ఎ పట్టభద్రురాలై "ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టులు" అనే అంశంపై పరిశోధన జరిపి రాజకీయశాస్త్రంలో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి 1976లో పిహెచ్‌డి అందుకున్నారు. 1979 నుండి ఈనాటి వరకూ యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రాజకీయశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 1981నుండి 2007 వరకూ యం.వి.ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శిగా వున్నారు. 2007 నుండి 2013 వరకూ భారతప్రభుత్వానికి చెందిన బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమీషన్ అధ్యక్షురాలిగా ఆమె సేవలందించారు.

యం.వి.ఫౌండేషన్ సెక్రటరీ ట్రస్టీగా ఆమె ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 6వేల గ్రామాలను సందర్శించి బాలకార్మిక వ్యవస్థ నుండి దాదాపు 6లక్షల మంది 5 నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు విముక్తి కల్పించారు. వెయ్యి గ్రామాలలో పూర్తిగా బాలకార్మిక వ్యవస్థ లేకుండా నిర్మూలించడంలో యం.వి. ఫౌండేషన్ వేదికగా శాంత సిన్హా చేసిన కృషి ప్రశంసనీయం. రెసిడెన్షియల్ బ్రిడ్జి కోర్సును పరిచయం చేసి గ్రామీణ ప్రాంత బాలబాలికలను విద్య పట్ల ఆకర్షితుల్ని చేయడంలో ఆమె సఫలమయ్యారు.

యం.వి.ఫౌండేషన్ ద్వారా భారత దేశంలోని మధ్యప్రదేశ్, అస్సాం, బీహార్, చత్తీస్‌ఘడ్, తమిళనాడు, ఒరిస్సా, వెస్ట్ బెంగాల్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లతో పాటు ఆఫ్రికా, సెంట్రల్ అమెరికా దేశాలలో ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సేవాసంస్థలకు సాంకేతిక సహకారాన్ని ఆమె అందిస్తున్నారు.

నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ ఛైర్‌పర్సన్‌గా ఆమె అనేక కీలకఅంశాలపై ఉపన్యాసాలను ఇవ్వడమే కాకుండా పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో బాలల హక్కుల గురించి జరిగిన చర్చలలో పాల్గొని ఎంతోమంది మేధావుల పొగడ్తలను అందుకున్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో ఆదరణ కోల్పోతున్న చిన్నారుల హక్కులను కాపాడడం, స్కూల్లో పిల్లలను హింసించి వారిని శిక్షించే విధానానికి స్వస్తి పలికించడం, వెనుకబడిన ప్రాంతాలలో అనేక వ్యాధుల బారిన పడి మరణిస్తున్న చిన్నారులను రక్షించడం, విద్యాహక్కుపై అవగాహన కల్పించడం, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం దేశంలో మైనర్ బాలబాలికలకు అందవలసిన హక్కులపై సమీక్షించి వారికి న్యాయం చేకూర్చడం, టీవీలలో వస్తున్న రియాలిటీ షోలు, లింగ నిర్ధారణ ఆపరేషన్లు, ఎయిడ్స్ బారిన పడిన చిన్నారులు, మానసిక, అంగవికలాంగులుగా జన్మించే చిన్నపిల్లల హక్కులు, పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వంటి అనేక కీలక అంశాలను ఆమె చేపట్టారు.

2009 నుండి ఈరోజు వరకూ యూనివర్శిటీ గ్రాండ్స్ కమీషన్‌లో "స్టాండింగ్ కమిటీ ఆన్ ఉమెన్స్ స్టడీస్"కి ఛైర్‌పర్సన్‌గానూ, భారత ప్రభుత్వ ఆధీనంలోని "నేషనల్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ అడల్ట్ ఎడ్యుకేషన్" ఛైర్ పర్సన్‌గా 2011లో పనిచేశారు. "సెంట్రల్ అడ్వయిజరి బోర్డ్ ఆన్ ఎడ్యుకేషన్" సభ్యురాలిగా 2007 నుండి నేటివరకూ కొనసాగుతున్నారు. 2009 నుండి ఈరోజువరకూ "నేషనల్ అడ్వయిజరీ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్" సభ్యురాలుగా వున్నారు. "సెంట్రల్ అడ్వయిజరీ బోర్డ్ ఆన్ ఎడ్యుకేషన్"కి 2004 నుండి 2007 వరకు సభ్యురాలిగా వుండి 2007 నుండి 2013వరకూ ఎక్స్ అఫిషియో మెంబర్‌గా "రైట్‌టు ఎడ్యుకేషన్ యాక్ట్"ని రూపొందించడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. "నేషనల్ కరికులమ్ ఫ్రేమ్ వర్క్" సభ్యురాలిగా, "సిస్టమిక్ రిఫార్మ్స్" పై వేసిన సబ్‌కమిటీకి ఛైర్‌పర్సన్‌గా యన్.సి.ఇ.ఆర్.టిలో సైతం ఆమె సేవలు అందించారు. బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, నక్సల్స్ సమస్య, "రైట్ టు ఎడ్యుకేషన్" వంటి అనేక అంశాలపైన ఆమె వ్రాసిన పుస్తకాలు మంచి ఆదరణ పొందాయి.

ఇలా ఆమె గురించి చెప్పుకుంటూ వెళ్తే సమాజానికి ఆమె చేసిన, చేస్తున్న సేవలకు ఫుల్‌స్టాప్ లేకుండానే ఆమె ముందుకు సాగుతూనే వుంది. వివిధ రంగాలలో శ్రీమతి శాంతసిన్హా అందించిన విశిష్ట సామాజిక సేవలకు గుర్తుగా 1998లో భారత ప్రభుత్వం 48వ యేటనే పద్మశ్రీ బిరుదుతో ఆమెను గౌరవించింది. అదే ఏడాది "ఆల్‌బర్ట్ శంకర్ అంతర్జాతీయ విద్య అవార్డు" కూడా ఆమెను వరించింది. ఆమె అసమాన ప్రతిభాపాటవాలను, ఆమెలోని నాయకత్వపు లక్షణాలను గుర్తించి 2003వ సంవత్సరంలో "రామన్ మెగసెసే అవార్డ్ ఫర్ కమ్యూనిటీ లీడర్‌షిప్"తో ఆమెను సత్కరించారు.

నెల్లూరు ఆడపడుచుగా నెల్లూరీయులందరూ గర్వించే స్థాయికి ఆమె ఎదిగారు, ఎదుగుతున్నారు. డా॥ బెజవాడ గోపాలరెడ్డి గారి 106వ జయంతి వేడుకలలో ఆగష్టు 4వ తేదీ నెల్లూరు టౌన్‌హాల్‌లో డా॥ బెగోరె అవార్డును ఆమె అందుకోబోతున్నారు. శ్రీమతి శాంత సిన్హాకి "లాయర్" అభినందనలు.

### ఉపసంహరణ ముగిసింది...

# పోరు మొదలైంది!

- 203 పంచాయితీలు, 3181 వార్డులు ఏకగ్రీవం
- అత్యధిక పంచాయితీలు తమవేనంటున్న మూడు పార్టీలు
- తటస్థ అభ్యర్థులను కూడా తమ పార్టీ ఖాతాలో వేసుకుంటున్న నేతలు

జిల్లాలో 931 పంచాయితీలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు 17వ తేదీతో ముగిసింది. వివిధచోట్ల అభ్యర్థుల నామినేషన్‌ల ఉపసంహరణతో 203 పంచాయితీలు, 3181వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఇక 724 పంచాయితీలకు, 5653 వార్డులకు 23, 27, 31తేదీలలో మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. డివిజన్‌ల వారీగాచూస్తే తొలివిడత ఎన్నికలు జరిగే కావలి డివిజన్‌లో 32, ఆత్మకూరు డివిజన్‌లో 37పంచాయితీలు ఏకగ్రీవమయ్యాయి. రెండో విడత ఎన్నికలు జరిగే నెల్లూరు డివిజన్‌లో 53పంచాయితీలు ఏకగ్రీవం కాగా, మూడోవిడత ఎన్నికలు జరిగే గూడూరు డివిజన్‌లో 38, నాయుడుపేట డివిజన్‌లో 37 పంచాయితీలు ఏకగ్రీవమయ్యాయి. ఇక వార్డులపరంగా చూస్తే కావలి డివిజన్‌లో 539, ఆత్మకూరు డివిజన్‌లో 721, నెల్లూరుడివిజన్‌లో 771, గూడూరు డివిజన్‌లో 595, నాయుడుపేట డివిజన్‌లో 555వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

ఏకగ్రీవమైన పంచాయితీలలో ఏ పార్టీకి ఎంతమంది అనేది కరెక్ట్‌గా తేలడం లేదు. చాలాపంచాయితీలలో కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు కలిసి ఉమ్మడి అభ్యర్థిని ఎంపిక చేసాయి. మూడుపార్టీల వాళ్లు కూడా వీరిని తమ ఖాతాలో జమచేసుకుని తమ పార్టీకే ఎక్కువస్థానాలు వచ్చినట్లు ప్రచారం చేసుకుంటుండడం విశేషం. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ మద్దతుదారులే ఎక్కువసంఖ్యలో ఏకగ్రీవమయ్యారు. అయితే కాంగ్రెస్, తెలుగుదేశంల మధ్య మ్యాచ్‌ఫిక్సింగ్ కుదిరినా సొసైటీ ఎన్నికల మాదిరిగా కాకుండా ఈ ఎన్నికలలో వైకాపా మద్దతుదారులు ఎక్కువ స్థానాలను చేజిక్కించుకున్నారు. ఇప్పటివరకు ఏకగ్రీవమైన స్థానాల్లో దాదాపు మూడుపార్టీలు సమంగా వున్నట్లు తెలుస్తుంది.

అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
• సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
• ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపు గలదు.






# శ్రీ షిర్డి సాయిబాబా గురుపూర్ణిమ మహోత్సవ ఆహ్వానము

నెల్లూరు శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో సాయిబాబా గురుపూర్ణిమ మహోత్సవాలు

**తేది.22-07-2013 సోమవారము నుండి తేది. 31-07-2013 బుధవారము వరకు జరుగును.**

ప్రతి రోజూ ఉదయం 7-30గం.ల నుండి బాబా వారికి మహాన్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకములు, సహస్రనామ పూజలు జరుగును. పై పూజలలో పాల్గొనదలచిన భక్తులు మందిర గుమస్తా వద్ద 75రూ/- చెల్లించవలసినదిగా మనవి. గమనిక - పై దినములలో ప్రతిరోజూ షిర్డి హారతులు జరుగును.

**సాంస్కృతిక కార్యక్రమములు:** తేది.22-07-13 సోమవారం నుండి 26-07-13 బుధవారం వరకు ప్రతిరోజు సా॥6.30 గంటలకు కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవములలో వ్యాఖ్యాతలు డా॥ మైలవరపు శ్రీనివాసరావుచే మహాభారతంలో ఆదిపర్వంకథ- అంతరార్థం ఉపన్యాస మహాయజ్ఞం జరుగును.


**నగరోత్సవం:** తేది.27-07-2013 శనివారం సా॥6.00గం.లకు మేళతాళాలు, విశేష పుష్పాలంకరణ, బాణాసంచా వేడుకలతో శ్రీ బాబావారి నగరోత్సవం అతి వైభవంగా జరుగును.

**అన్నదానం:** తేది.31-07-2013 బుధవారము మధ్యాహ్నం 11.00గం.ల నుండి భక్తులకు అన్నదానం జరుగును.

కార్యవర్గము | **శ్రీ షిర్డి సాయిబాబా మందిరం** | గాంధీనగర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్. 2327771

PDF Compressor Free Version






## లా(ఫ్లా)పాయింట్!

నారావారు సాక్షి పేపర్ని, సాక్షి ఛానెల్‌ని బహిష్కరించడం, ఉన్న మాట అన్నందుకు నారావారు సాక్షిపై ఆగ్రహం చూపడం కాకతాళీయం కాదు. అది రేడీమేడ్ కుమ్మక్కు ఆగ్రహం! జగన్ కంపెనీల్లో పెట్టుబడులు నైతికమా అనైతికమా అన్నది ముఖ్యమంత్రిగారి ఫ్లాపాయింట్ అయితే, 26జీవోల విషయంలో ఆనాడు హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయకుండా, ఈనాడు కళంకిత మంత్రులను వెనకేసుకుని, తాను కళంకితుడు కావడం నైతికమా? అనైతికమా? అన్నది వైయస్ఆర్ కాంగ్రెస్ 'లా'పాయింట్.

కురుగూరు రంగనాథం,
నెల్లూరు.

## పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు

ఉత్తరాఖండ్ ఉపద్రవానికి ప్రధాన కారణం పర్యావరణాన్ని నాశనం చేయడమే. మొన్న వచ్చిన ఉపద్రవంతో వేలాది జీవరాశులు అంతరించిపోయాయి. వేలాది మంది చనిపోయారు. బ్రిటీష్ వాళ్లు నేర్పించిన క్రమశిక్షణ, పర్యావరణ రక్షణ మరచి రాజకీయ రాబందులు ప్రకృతిని వినాశనం చేస్తున్నారు. దీనివల్లే ప్రకృతి విపత్తులు తలెత్తుతున్నాయి.

వాస్తు రామచంద్ర,
నెల్లూరు.

## ప్రతిదానికీ మతమేనా?


గుజరాత్ అల్లర్లను ముస్లింలు మరచిపోదామనుకున్నా, కాంగ్రెస్ వాళ్లు మర్చిపోనివ్వడం లేదు. గుజరాత్‌లో ముస్లింలు మాత్రం అక్కడ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. కాని కాంగ్రెసోళ్లు మాత్రం వారిని ఓట్లబ్యాంకుగానే చూస్తున్నారు. నరేంద్రమోడీ ఒక చిన్న సంఘటనలో కుక్కపిల్లను ఉదాహరణగా తీసుకుంటే, ముస్లింలను కుక్కలతో పోలుస్తారా అంటూ వీరు విమర్శలు చేయడం వీరి నీచ నికృష్ట రాజకీయాలకు నిదర్శనం. 2002లో జరిగిన అల్లర్లను కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ తవ్వుతున్నారు. 2002 తర్వాత గుజరాత్‌లో అభివృద్ధి తప్ప, ఒక్క మత ఘర్షణ కూడా చోటుచేసుకోలేదని వీళ్ళు గ్రహిస్తే మంచిది.

సి.రాజీవి, నెల్లూరు.

# 'ప్రభా'తం

కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏలుతూ దేశానికి కాంగ్రెస్ చేసిందేమీలేదు. ఈ 9ఏళ్లలోనే కాదు... దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అర్ధశతాబ్దానికిపైగా దేశాన్ని పాలించింది కాంగ్రెస్‌రాజులే! ఈ 50ఏళ్లలో వాళ్లు చేసిన అభివృద్ధికంటే ప్రోత్సహించిన అవినీతే ఎక్కువ. ప్రపంచంలో చాలా దేశాలు మనతో పాటే స్వాతంత్ర్యం పొందాయి. కాని అభివృద్ధిలో అవి మనకంటే ముందున్నాయి. కారణం అక్కడ మన దేశంలో వున్న కుటుంబ పాలిత కాంగ్రెస్‌పార్టీ లేకపోవడమే. ఆ దేశాలలో పార్టీలు తమ దేశ ప్రయోజనాల కోసం పనిచేస్తే, మన దేశాన్ని ఏలిన కాంగ్రెస్‌పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తుంది. దేశం ఒక్కటిగా అభివృద్ధి చెందాలన్న సంకల్పమే కాంగ్రెస్ వారి మాటల్లో గాని, చేతల్లోగాని కనిపించదు. ఫలానా మతం, లేదా ఫలానా కులం అభివృద్ధి చెందాలి... వాళ్లు మాకు ఓటు బ్యాంకుగా వుండాలనేదే కాంగ్రెస్‌వారి జీవితాశయంగా మారిపోయింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆరు దశాబ్దాల తర్వాత ఆహార భద్రత చట్టం గురించి మన కాంగ్రెస్‌ప్రభుత్వం ఇప్పుడు ఆలోచిస్తుంది. పార్లమెంటు సమావేశాలలో ఆహారభద్రత బిల్లును ప్రవేశపెట్టక ముందే దీనిపై ఆర్డినెన్స్‌ను రూపొందించి అమలు చేయాలని సంకల్పించింది. ఇప్పటికే కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం 9ఏళ్ల పాలన పూర్తిచేసుకుంది. ఈ 9ఏళ్లలో దేశానికి మేం ఇది చేసాం అని ఘనంగా చెప్పుకోగలిగిన పని ఒక్కటీ లేదు. వచ్చే ఎన్నికల్లో ఏం ముఖం పెట్టుకుని ఓట్లకు పోవాలి. అందుకే ఆహారభద్రత చట్టం.



## బ్రతుకులకు భద్రతేది?

ఆహార భద్రత ఆర్డినెన్స్‌కు కేంద్రప్రభుత్వం హడావిడిగా పచ్చజెండా ఊపింది. ఎప్పుడో చేయాల్సిన బిల్లులను ఇప్పుడు చేసుకుంటూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయడం కాంగ్రెస్‌కు అలవాటైంది. ప్రజలకు కావాల్సింది ఆహారభద్రతేకాదు, వాళ్ల బ్రతుకులకు భవిష్యత్తుకు కూడా!

ప్రపంచంలో అతికొద్ది దేశాలలో తప్పితే మిగతా ఏ దేశాలలో ఆహారం కొరత లేదు. ఆహారం విషయంలో అన్ని దేశాలు కూడా స్వయంసమృద్ధిని సాధిస్తున్నాయి. ఒకప్పుడు మన దేశంలోనూ తిండి గింజల కొరత వుండేది. ఆహారధాన్యాలను విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సివచ్చేది. కాని ఈరోజు దేశంలో ఆహార ధాన్యాల కొరత లేదు. ఆకలి చావులు లేవు. ఓ పక్క ప్రభుత్వాలు అమలు చేస్తున్న రూపాయి, రెండు రూపాయల బియ్యం పథకాలు, ఇంకోపక్క పనికి ఆహారం వంటి కార్యక్రమాలు ఆహారం కొరతను తీరుస్తున్నాయి. ఈ దేశంలో పనిచేసుకుంటే తిండికి ఇబ్బంది వుండదు.

ఇప్పుడు దేశంలో ప్రధానమైంది ఆహారభద్రత కాదు... మిగతా అన్ని అంశాలకు భద్రత కల్పించాల్సివుంది. ప్రజల ప్రాణాలకు భద్రత కావాలి. పనిచేస్తున్న వ్యవస్థలకు భద్రత కావాలి. దేశానికి భద్రత కావాలి. విలువ తగ్గిపోతూ, వన్నె తగ్గిపోతున్న రూపాయికి భద్రత కావాలి. కాలేజీలకు, ఆఫీసులకు వెళ్లే అమ్మాయిల మానప్రాణాలకు భద్రత కావాలి. మేధాసంపత్తిని విదేశాలకు వలసపోనీయకుండా ఇక్కడే భద్రతకల్పించాలి. పైరు వేసిన రైతన్నకు పరిశ్రమ పెట్టిన పారిశ్రామికవేత్తకు భద్రత కల్పించాలి.

దేశభద్రత ప్రమాదంలో వుంది. పొరుగునవున్న చైనా, పాకిస్థాన్‌లు గోతికాడి నక్కలు మాదిరిగా వున్నాయి. ఈమధ్యకాలంలో చైనా దూకుడు ఎక్కువయ్యింది. ఆ దేశ సైనిక బలగాలు తరచూ మన దేశ సరిహద్దుల్లోకి జొరబడుతున్నాయి. ఇక పాకిస్థాన్‌తో పొంచివున్న ముప్పును గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కాబట్టి దేశ భద్రత గురించి కూడా యూపిఏ నేతలు ఆలోచిస్తే బాగుంటుంది. దేశంలో ప్రజల ప్రాణాలకు, ముఖ్యంగా మహిళల మానప్రాణాలకు భద్రత లేకుండా పోయింది. దేశంలో తరచూ తలెత్తుతున్న ఉగ్రవాద చర్యలు, తీవ్రవాద ఘాతుకాలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ఇక మహిళల భద్రత గాలిలో దీపంలా వుంది. ఢిల్లీ నిర్భయ లాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా పునరావృతమవుతున్నాయి. ఎక్కడ ఎప్పుడు ఉగ్రవాదులు బాంబులతో విరుచుకుపడతారో, ఏ బస్సెక్కిన అమ్మాయిపై అఘాయిత్యం జరుగుతుందో చెప్పలేని పరిస్థితుల్లో ప్రజలు మనుగడ సాగించాల్సి వస్తుంది. ఈ దేశంలో అన్నింటికంటే ముఖ్యమైంది అవినీతి కబంధహస్తాల నుండి వ్యవస్థలను వేరు చేసి వాటికి భద్రత కల్పించడం. కాని ఇప్పుడు ప్రతి వ్యవస్థ కూడా అవినీతి మయమైపోయింది. అవినీతి కుంభకోణాలు దేశంలో నిజాయితీకి నిలువెత్తు సమాధి కడుతున్నాయి. ప్రతి అధికారిక వ్యవస్థలో నెలకొన్న అవినీతి మూలంగా ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారు. ఈ అవినీతి వ్యవస్థల నుండి ప్రజలకు భద్రత కల్పించాలి.

ప్రధానంగా మన దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తి అభద్రతకు లోనైంది. గత కొన్నేళ్లలో వృద్ధిరేటు గణనీయంగా పడిపోయింది. ఆర్థిక సంక్షోభం నెలకొంది. నానాటికీ రూపాయి విలువ క్షీణిస్తుంది. ఓట్లబ్యాంకు దృష్టితో ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు మన ఆర్థికవ్యవస్థకే పెద్ద గుది బండగా మారుతున్నాయి. ఆహారభద్రత కోణంలోనే దేశభద్రత, దేశప్రజల భద్రత గురించి ఆలోచించాలి. ఆరున్నర దశాబ్దాల స్వతంత్రభారతాన్ని 50ఏళ్లకు పైగా ఏలిన కాంగ్రెస్‌పార్టీయే ఈ దేశంలో నెలకొన్న ఆకలి సంక్షోభానికైనా, ఆర్థిక సంక్షోభానికైనా ప్రధాన బాధ్యత వహించాలి. అభివృద్ధి పరంగా ఇప్పటికే వంద అడుగులు వేయాల్సిన మనం కనీసం 50అడుగులు కూడా వేయలేపోయాం. దీనికి ప్రధానకారణం అవినీతితో పాటు ఓట్ల రాజకీయాలు కూడా! కుల, మత ప్రాతిపదికన ప్రజలను విడదీసి చూడడం కూడా! ముందు ఈ అరిష్టాలను మాపాలి. ఆహార భద్రతతో పాటు దేశప్రజల భద్రత కూడా చూడాలి.

# 'అంతర్'జాతీయం

- కేంద్రం ప్రత్యేకతెలంగాణను ఏర్పాటువేస్తే గూర్ఖాలాండ్ ఉద్యమాన్ని మళ్ళీ ప్రారంభించాలని గూర్ఖాజనముక్తి మోర్చా నిర్ణయించింది. తెలంగాణ అంశంతో పాటే గూర్ఖాలాండ్ డిమాండ్‌పై నిర్ణయం తీసుకోవాలని ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్, ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, కేంద్ర హోంమంత్రి సుశీల్‌కుమార్ షిండేలను కోరనున్నట్లు మోర్చా అధ్యక్షుడు బిమల్‌గురంగ్ వెల్లడించారు.
- ఖనిజ సంపదపై సంబంధిత భూయజమానికే హక్కు వుంటుందని ప్రభుత్వానిది కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఖనిజాలు, భూ అంతర్భాగంలో వుండే మట్టిపై ప్రభుత్వానిదే హక్కు అని ఏ చట్టంలోనూ చెప్పలేదని జస్టిస్ ఆర్.ఎం.లోధా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది.
- కొన్ని శతాబ్దాల పాటు భారత రాజకీయాలను ప్రభావితం చేసి ప్రభుత్వాలనే తారుమారు చేసిన భోఫోర్స్ కేసులో ప్రధాననిందితుడు, ఇటలీ వ్యాపారవేత్త ఒట్టావియో ఖత్రోచి(74) ఈ నెల 13వ తేదీన గుండెపోటుతో మరణించారు. సోనియాగాంధీ కుటుంబానికి ఆయన అత్యంత సన్నిహితుడు.
- జార్ఖండ్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తేసారు. జేఎంఎం-కాంగ్రెస్ కలయికతో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. జేఎంఎం అధినేత శిబుసోరెన్ తనయుడు హేమంత్ సోరెన్(37) ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 13వ తేదీన ప్రమాణస్వీకారం చేసారు.
- టెలిగ్రాం సేవలకు చివరిరోజయిన 14వ తేదీన దాదాపు 20వేల టెలిగ్రాంలు నమోదయ్యాయి. 163ఏళ్ల చరిత్ర కలిగిన టెలిగ్రాంకు దేశవ్యాప్తంగా ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చిట్టచివరి టెలిగ్రాం నమోదయ్యింది.
- వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో మూడో కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సమాజ్‌వాదీపార్టీ అధ్యక్షుడు ములాయంసింగ్ యాదవ్ పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్, జేడీ(యు), తెలుగుదేశం వంటి పార్టీలతో కలిసి మూడోకూటమిని ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు.
- ఈ నెల 16వ తేదీన పశ్చిమబెంగాల్ రాష్ట్రం మాల్దా జిల్లాలో పంచాయితీ ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి అబూహసీం ఖాన్ చౌదరిపై హత్యాయత్నం జరిగింది. గుర్తుతెలియని దుండగులు మంత్రి కాన్వాయ్ పై కాల్పులు జరిపి, నాటుబాంబులు విసిరారు. మంత్రి ఈ దాడి నుండి సురక్షితంగా బయటపడ్డారు.
- పోలీస్ వ్యవస్థలో తీసుకురావాల్సిన సంస్కరణలను పెండింగ్‌లో పెట్టడంపై సుప్రీంకోర్టు మండిపడింది. దీనిపై ఈ నెల 31లోగా సమాధానమివ్వాలని కేంద్రంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీచేసింది.

# వార్త వ్యాఖ్య

వార్త :- ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.
– కాంగ్రెస్ సీఎంలకు సోనియా ఆదేశం.
వ్యాఖ్య :- **అలాగే మీవాళ్ల కోసం అవినీతి భద్రత చట్టం కూడా ఒకటి తెండి.**

వార్త :- వైద్యులు నిజాయితీ, ప్రేమతో వైద్యం అందించాలి.
– హైకోర్టు న్యాయమూర్తి శంకర్.
వ్యాఖ్య :- **నిజాయితీ, ప్రేమ కంటే డబ్బు మీద ప్రేమతోనే వైద్యం చేస్తున్నారు.**

వార్త :- ప్రజాసమస్యలు పట్టని కాంగ్రెస్. – ఎమ్మెల్యే జూలకంటి.
వ్యాఖ్య :- **వాళ్ల సమస్యలు పట్టించుకోవడానికే వారికి తీరికలేదు.**

వార్త :- సమైక్యాంధ్ర కోసం మరోసారి రాజీనామాలు.
– విద్యార్థి జేఏసీ నేతలు.
వ్యాఖ్య :- **ఆమోదించని దానికి ఎన్నిసార్లు రాజీనామా చేస్తే ఏముందిలే!**

వార్త :- యూపీని విభజించాల్సిందే. – తెలంగాణపై మాయావతి స్పందన.
వ్యాఖ్య :- **అప్పుడు రెండు రాష్ట్రాలను ఏలొచ్చునా?**

వార్త :- లౌకిక ముసుగులో కాంగ్రెస్. – నరేంద్ర మోడీ.
వ్యాఖ్య :- **ఆ ముసుగు లేకపోతే వాళ్లకు మనుగడ కష్టం కదా!**

వార్త :- గ్రామాల్లోనే వుండండి. – నేతలకు చంద్రబాబు ఆదేశం.
వ్యాఖ్య :- **వాళ్లకు కావాల్సిన డబ్బు అక్కడికే పంపిస్తారా!**

వార్త :- ఢిల్లీలోనే బొత్స మకాం.
వ్యాఖ్య :- **అటు ఇటు తిరిగే ఓపికలేక అక్కడే సెటిలైనట్లున్నాడు.**

వార్త :- త్వరలో మేనిఫెస్టో... – కాంగ్రెస్ కసరత్తు.
వ్యాఖ్య :- **కొత్తది తయారుచేయడమెందుకు... పాతదానినే తేదీ మార్చి విడుదల చేయడమే కదా!**

వార్త :- తెలంగాణపై పూటకోమాట. – కేంద్రంపై ఎంపీ-మేకపాటి ధ్వజం.
వ్యాఖ్య :- **గంటకో మాట చెప్పనందుకు సంతోషించండి.**

వార్త :- రాష్ట్ర విద్యార్థులను ఆదుకోండి.
– జేఇఇ ప్రవేశాలపై కేంద్రమంత్రి పల్లంరాజుకు సీఎం లేఖ.
వ్యాఖ్య :- **చేతులు కాలాక ఆకులు పట్టుకోవడమంటే ఇదే!**


వార్త :- వికృతవాదనలో కాంగ్రెస్‌దే అగ్రస్థానం. – బీజేపీ అగ్రనేత వెంకయ్య
వ్యాఖ్య :- **వికృత రాజకీయాలలో కూడా...**

PDF Compressor Free Version



# విలువలు కోల్పోతున్న రాజకీయాలు

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి



కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సోమిరెడ్డి

రాజకీయాల్లో విలువలు మృగ్యమయ్యాయని, కొన్ని రాజకీయ పార్టీలు వ్యాపారం చేస్తున్నాయని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం నెల్లూరులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కిలారి వెంకటస్వామి నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో సోమిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యువకులను పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎవరైనా ఓ పార్టీలో చేరాలంటే మంచి జరుగుతుందని ముందుగా గుడికి వెళ్లి దండంపెట్టుకునే వారన్నారు. అయితే ఇప్పుడు ఓ పార్టీలో మాత్రం కోర్టు నుండి జైలుకెళ్లి అక్కడ దండాలు పెట్టుకుని ఆ పార్టీలో చేరుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అవినీతి గురించి పట్టించుకునే పరిస్థితుల్లో లేవని, అందుకే స్వయంగా సుప్రీంకోర్టు జైలుకెళ్ళిన వారిని ఎన్నికలలో నిలబడకుండా అనర్హులుగా తీర్పు చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అన్నం దయాకర్‌గౌడ్, నూనె మల్లికార్జునయాదవ్, ధర్మవరం సుబ్బారావు, పి.సుధాకర్, జలదంకి సుధాకర్ బాలకృష్ణ నాదరి తదితరులు పాల్గొన్నారు.

# యువ సమ్మేళనానికి తరలిరండి

## భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి

నెల్లూరు మినీబైపాస్‌రోడ్ భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం 16వ జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పరిపాలనను నిరసిస్తూ జిల్లాలో ఆగష్టు 7న జరిగే ప్రజా చైతన్య సదస్సును విజయవంతం చెయ్యాలన్నారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆగష్టు 11న హైదరాబాదులో జరిగే నవభారత్ యువ సమ్మేళనంలో జిల్లా నుంచి భారీగా యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీ ఈ సమ్మేళనంలో యువకులతో ముఖాముఖిలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా పదాధికారుల సమావేశంలో భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.సుధాకర్‌రెడ్డి, అన్నం శ్రీనివాసులు, చిలకపాటి శ్రీనివాసులు, కిన్నెర కృష్ణమూర్తి, మొగరాల సురేష్, సాయిశ్రీనివాస్, డాక్టర్ వరదయ్య పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

## అడిషనల్ ఎస్పీ మూర్తి

విధి నిర్వహణలో డ్రైవర్లు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని నెల్లూరుజిల్లా అడిషనల్ ఎస్పీ ఎల్‌ఆర్‌ఎస్ మూర్తి అన్నారు. నెల్లూరు నగరంలోని ఆర్టీసీ-2 డిపో గ్యారేజిలో మంగళవారం ఆర్టీసీ ప్రమాదరహిత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ భద్రతా పరమైన విధాగార్లో ప్రయాణికులకు విశ్రాంతి ఉండదన్నారు. అయినా అంకితభావంతో పనిచేయాల్సిన బాధ్యత సంబంధిత సిబ్బంది, అధికారులపై ఉందన్నారు. వాహనం నడుపుతున్న ఆర్టీసీ డ్రైవర్ చేతిలో సుమారు 50మంది ప్రయాణీకుల, వారి కుటుంబసభ్యుల జీవితాలు ఉన్నాయన్నారు. ఈ విషయం గుర్తెరిగి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్టీసీ కె.రాంప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్లకు పికాగ్రత అవసరమన్నారు. ఆర్టీసీ నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.సూర్యచంద్రరావు మాట్లాడుతూ గత ప్రమాదాలను విశ్లేషించుకుని తిరిగి ప్రమాదాలకు తావులేకుండా సిబ్బంది జాగ్రత్త వహించాలన్నారు. సిప్పాటి సీఎం ఉపాధ్యాయ మాట్లాడుతూ ప్రమాదరహిత రవాణా సంస్థగా ఆర్టీసీని రూపుదిద్దడం డ్రైవర్ల చేతిలోనే ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీఎం పి.చంద్రశేఖర్, నెల్లూరు 1-2డిపోల మేనేజర్లు సుబ్రహ్మణ్యం, షమీం, సిబ్బంది రామస్వామి కెవిరెడ్డి, ఆర్టీసీ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ సుధాకర్, నెల్లూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.జయప్రకాష్ పాల్గొన్నారు.

# పోలీసులకు సబ్సిడీ క్యాంటిన్

నెల్లూరు నగరం మూలాపేట పోలీస్‌క్వార్టర్స్ సమీపంలో పోలీసులకు జనరల్‌స్టోర్ అందుబాటులో ఉంది. అక్కడ నిత్యావసర వస్తువులు, పోలీసులకు సంబంధించిన వస్తువుల విక్రయించేవారు. నూతనంగా ఏర్పాటుకానున్న సబ్సిడీ క్యాంటిన్‌లో నిత్యావసర వస్తువులతో పాటు ఇంట్లో ఉపయోగించే అన్ని రకాల వస్తువులు, ఎలక్ట్రికల్ వస్తువులు కూడా అందుబాటులోకి రానున్నాయి. విశాలమైన క్యాంటిన్‌లో మార్కెట్‌లో అన్ని వస్తువులు కంపెనీ ధరలకే సబ్సిడీ క్యాంటిన్ ద్వారా పోలీసు కుటుంబాలకు అందించేందుకు పోలీసుశాఖ చర్యలు చేపట్టింది. జనరల్ స్టోర్ ప్రక్కనే 30లక్షలతో ఏర్పాటుచేస్తున్నారు. త్వరలో డీజీపీ దినేష్‌రెడ్డి చేతులమీదుగా క్యాంటిన్‌ను ప్రారంభించనున్నారు.

ఈ డిఇఓను...

# సాగనంపండి మహాప్రభో

## సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి మొరపెట్టుకున్న నలుగురు ఎమ్మెల్సీలు




మంచికంటే చెడు ఎక్కువగా ప్రచారం అవుతుంది. మహాత్మాగాంధీ, మార్టిన్‌లూథర్‌కింగ్, నెల్సన్ మండేలా వంటి మహనీయుల గురించి తెలియని వాళ్లు ప్రపంచంలో చాలామందే వున్నారు. అదే అల్‌ఖైదా అగ్రనేత ఒసామా బిన్ లాడెన్ గురించి తెలియని వారుంటారా? నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ముష్టి రామలింగం గురించి ఈరోజు నలుగురు ఎమ్మెల్సీలు పోయి ముఖ్యమంత్రికి చెప్పారంటే అది అయన గొప్ప తనమే. రామలింగం నీతినిజాయితీలకు నిలువెత్తు రూపంగా, విద్యాశాఖ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తుంటే నలుగురు ఎమ్మెల్సీలు పోయి ఫలానా రామలింగం బ్రహ్మాండంగా పనిచేస్తున్నాడని సీఎంకు చెప్పరుగా! ఆయన విద్యాశాఖను గబ్బుపట్టిస్తుండటంతో ఆయనను మార్చండి మహాప్రభో అంటూ సీఎంకు మొరపెట్టుకున్నారు.

నెల్లూరుజిల్లాకు విద్యాశాఖాధికారిగా రామలింగం వచ్చినప్పటి నుండి విద్యారంగాన్ని గబ్బు పట్టించారని ఆయనను బదిలీ చేయాలని 17న శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం, ఎమ్.ఎస్.లక్ష్మణ రావు, వై.శ్రీనివాసులు, ఎం.గేయానందలు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి కోరారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన డిఇఓను బదిలీ చేయాలంటూ ఉపాధ్యాయ సంఘాలు ఎప్పటినుంచో ఆందోళన చేస్తూనే వున్నాయి.

జిల్లా ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండాపోయిందని సూళ్లూరుపేట యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు సైతం పలుమార్లు ఆందోళనకు దిగారు. కాని జిల్లా మంత్రి అండదండలతో రామలింగం తన సీటును కదలకుండా చేసుకుంటున్నాడు. దీంతో ఎమ్మెల్సీలు నేరుగా సీఎంకే చెప్పుకున్నారు. మన డిఇఓ తాలూకూ పుణ్యాన సీఎం రాజా పోయింది. సీఎం కూడా పట్టించుకోకపోతే సోనియాగాంధీ దాకా కూడా పోతుందేమో!

# రైతులులేని రైతుబజార్లు

- నిరుపయోగంగా గదులు
- ఆసక్తి చూపని వినియోగదారులు



నెల్లూరుజిల్లాలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతుబజారులు ప్రస్తుతం ఆలనాపాలన లేకుండా నిరుపయోగంగా మారాయి. రైతులు పండించిన కూరగాయలు, పండ్లు, మార్కెటింగ్‌శాఖ ద్వారా నేరుగా విక్రయించుకోవాలనే ఉద్దేశ్యంతో వీటిని నిర్మించారు. కాని రైతుబజారుకు వినియోగదారులు పెద్దగా రాకపోవడంతో రైతులు వీటిపై ఆసక్తి కనబరచడం లేదు. రైతులకు షాపులు ఉచితంగా కేటాయించాల్సి ఉండగా అవి పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. నెల్లూరు నగరంలోని నవాబుపేటలో 1998లో 62గదులు, 2001లో ఫత్తేఖాన్‌పేటలో 81గదులు, అలాగే జిల్లాలోని కావలి, గూడూరు ప్రాంతాల్లో రైతుబజార్లు నిర్మించారు. నవాబుపేట రైతుబజార్‌లో 30షాపుల్లో ప్రస్తుతం సగం మంది కూడా లేరు. ఫత్తేఖాన్‌పేట రైతుబజార్లలోని 81షాపుల్లో కేవలం 4షాపులు విక్రయాలు కొనసాగిస్తుండగా 77షాపులు నిరుపయోగంగా ఉన్నాయి. అదిలా వుండగా రొటేషన్ పద్ధతిలో షాపులు కేటాయించాల్సి ఉండగా మార్కెటింగ్‌శాఖ అధికారులు నిబంధనలను గాలికొదిలి కుటుంబాల ఇష్టానుసారంగా షాపులు కేటాయిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. రైతుబజార్ల ఉన్నా చాలా మంది రైతులు ఏసీకూరగాయల మార్కెట్ వద్ద రోడ్డు ప్రక్కన విక్రయాలు సాగిస్తూ పోలీసులతో, ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు ప్రతి ఆరునెలలకు ఒకసారి గుర్తింపు కార్డులు మంజూరు చేయాల్సి వున్నా 2011లో మంజూరు చేసిన గుర్తింపుకార్డులనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. చాలాచోట్ల రైతుబజారు నిర్వహణ సక్రమంగా జరగకపోవడం అక్కడ స్టాళ్లలో వ్యాపారులు వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆగష్టు నెల 1వతేదీ నుండి నాలుగు రోజుల పాటు రైతుబజార్ల వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఇవెందుకో...

# ఓటర్ల జాబితాలో అక్రమాలు

నెల్లూరు మినీబైపాస్‌లోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఈనెల 15న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని, 2006లో కూడా ఇదే విధంగా కాంగ్రెస్ నాయకులు గందరగోళం చేసి ఎన్నికలు నిర్వహించినా వారికి స్పష్టమైన మెజార్టీ లభించలేదన్నారు. ఈ నాయకులు ఏది చేసినా అధికారులు అది చేస్తున్నారని వారి పనితీరు మార్చుకోకపోతే పర్యవసానం ఏమిటో తర్వాత చూస్తారని హెచ్చరించారు. 2011 నుంచి నగరపాలక సంస్థ ఓటర్ల జాబితాలో అక్రమాలపై జిల్లా అధికారులకు ఎన్నికల కమీషనర్‌కు ఫిర్యాదు చేసామని, దానిపై స్పందించిన కమీషన్ 2012 జూలై 9వతేదీన జాబితాను సరిదిద్దమని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించగా కలెక్టర్ అదే నెల 27న అర్డీఓను ఆదేశించారని తెలిపారు. కాని కమీషనర్లు ఏ మార్పు చేయకుండా కాలం వెళ్లబుచ్చారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు చేసి గందరగోళంగా ఓటర్లను వరుసక్రమంలో గుర్తించడానికి వీల్లేని పరిస్థితి కల్పించి ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. ఈనెల20న ఈ సమస్యపై నగర పాలక సంస్థను ముట్టడిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు కిలారి వెంకయ్య స్వామినాయుడు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, ఉచ్చి భువనేశ్వరప్రసాద్, పమిడి రవికుమార్‌చౌదరి పాల్గొన్నారు.

# ఓస్కాం ఓవరాల్ ఛాంపియన్ నెల్లూరు

ఏపీఎస్పీడీసీఎల్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ఉద్యోగులకు తిరుపతిలో ఈనెల 12న ప్రారంభమైన క్రీడా పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. నదరన్ డిస్కాం క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాల్లో నెల్లూరు సర్కిల్ క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. ముగింపు కార్యక్రమానికి డిస్కామ్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.విద్యాసాగర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. పురుషులు, మహిళలు విభాగం రెండింటిలోనూ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను నెల్లూరు సర్కిల్ క్రీడాకారులు సొంతం చేసుకున్నారు. పురుషుల విభాగంలో కుందూరు సర్కిల్, మహిళల విభాగంలో విజయవాడ సర్కిల్ రెండో స్థానాన్ని దక్కించుకుని రన్నరప్‌గా నిలిచాయి. ముగింపు కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు విశ్వనాథం, సయ్యద్ బిలాల్‌బాషా, చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఫంగస్ సేవల
రైతులకు గొప్ప అవకాశం
Kg Rs. 22
గోల్డెన్ ఫీడ్స్
నెల్లూరు
0862-225596
9440279762

# నెల్లూరు కబుర్లు




## నగరంలో ట్రాఫిక్ నరకం

ఒక ప్లానింగ్, పద్ధతి లేకుండా నగరంలో చేపట్టిన రోడ్ల నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. నగరంలోని అన్ని ప్రాంతాలలో ఒకేసారి రోడ్ల పనులు జరుగుతుండడంతో వాహనదారులకు నరకం కనిపిస్తుంది. చిన్నసందుల్లోకి కూడా భారీ వాహనాలు పోతుండడంతో ట్రాఫిక్‌జాం ఎక్కువగా వుంటుంది. నెల్లూరులో విస్తృతంగా రోడ్ల పనులు జరుగుతున్నాయి. మినీబైపాస్ రోడ్డు, జీఎన్‌టీరోడ్డు, పాత బైపాస్‌రోడ్డు విస్తరణ పనులను ఒకేసారి మొదలుపెట్టారు. ఇటీవలే పోలీసు ఆఫీసురోడ్డులో సిమెంట్‌రోడ్డు వేసారు. అది పూర్తికాకముందే మాగుంట బొమ్మ నుండి నెహ్రూ బొమ్మదాకా సిమెంట్‌రోడ్డు పనులను మొదలుపెట్టారు. దీంతో ఒకవైపు రోడ్డు బంద్ అయ్యింది. అయ్యప్పగుడి వైపు నుండి వచ్చే బస్సులు, ఇతర వాహనాలన్నీ మాగుంట లేఅవుట్ నుండి మినీబైపాస్‌లోకి వెళ్లి, రామలింగాపురం అండర్‌బ్రిడ్జి నుండి ఆర్టీసీకి రావాల్సి వస్తుంది. అలాగే పొదలకూరురోడ్డు వైపు నుండి వచ్చే వాహనాలు మూలాపేట, అలంకార్‌సెంటర్‌ల మీదుగా నెహ్రూబొమ్మ వద్ద ట్రంకురోడ్డులో కలుస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ రూటు మళ్లిన ప్రాంతాలలో వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి.



ఈ నెల 15వ తేదీన నెల్లూరు కలెక్టరేట్‌లోని గోల్డెన్‌జూబ్లీహాల్‌లో పంచాయితీ ఎన్నికలపై అధికారులతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో ప్రసంగిస్తున్న ఎన్నికల పరిశీలకులు, గత జిల్లా కలెక్టర్ యం.రవిచంద్ర, పక్కన జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్, ఎస్పీ రామకృష్ణ తదితరులు



## పనిలోపడ్డ కమీషనర్

రోడ్డు ప్రమాదంలో గాయపడి కొంతకాలంగా విశ్రాంతి తీసుకుంటున్న నగరపాలకసంస్థ కమీషనర్ డి.శ్యాంసన్ 15వ తేదీ నుండి తిరిగి విధుల్లో చేరారు. నెలరోజులుగా ఆయన సెలవు పెట్టడంతో మున్సిపల్ ఇంజనీర్ సంపత్ కుమార్ ఇన్‌ఛార్జ్ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

## 21న కర్ణాటక శాస్త్రీయ సంగీత కచ్చేరి



కళాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21 ఆదివారం సాయంత్రం 6.05గంటలకు దూరదర్శన్ సప్తగిరి 2013 "చిరుస్వరసమరం" విజేత డా॥వైజర్సు శిష్యురాలు కుమారి సర్వేపల్లి శ్రేయచే కర్ణాటక శాస్త్రీయ సంగీత కచ్చేరి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రకాశనాన్ని భిక్షాటనా పూర్వక త్యాగరాజ స్మరణోత్సవ సభ శాశ్వత కార్యదర్శి యనమండ్ర నాగదేవిప్రసాద్ గావిస్తారు. ముఖ్య అతిథులుగా మద్రాసు శార్వాణి సంగీతసభ ముఖ్యపోషకులు మల్లాది సచ్చిదానందమూర్తి, ప్రముఖ సినీదర్శకులు సింగీతం శ్రీనివాసరావు, మురళీకృష్ణ హోటల్స్ యండి వీరిశెట్టి హజరత్ బాబు, గానకళ సంగీత మాసపత్రిక సంపాదకులు మునుగంటి శ్రీరామమూర్తి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భైరవి సంగీత అకాడమీ ముఖ్య నిర్దేశకులు సంగీతాచార్య డా॥వైజర్సు బాలసుబ్రహ్మణ్యంను కళాంజలి పురస్కారంతో సత్కరిస్తారు. సభానిర్వహణను వై.శైలజ నిర్వహిస్తారు.

## ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు

నెల్లూరు మూలాపేటలో వున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 24న ప్రారంభమవుతాయని దేవాదాయ, ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ వేగూరు రవీంద్రరెడ్డి ఈ నెల 13న విలేకరుల సమావేశంలో తెలిపారు. 24న అంకురార్పణ, 25న ధ్వజారోహణ, తీర్థవాది, 26న చప్పర ఉత్సవం, పాండవజననం, 27న అక్షరాభ్యాసం, విలువిద్య, 28న లక్కగృహ దహనం, 29న హిడింబాసుర వధ, 30న ద్రౌపతి అమ్మవారి కల్యాణం, 31న సుభద్ర కల్యాణం, ఆగష్టు 1న రాజసూయ యాగం, 2న ద్రౌపతి మానసంరక్షణ, 3న తపస్సుమాను ఉత్సవం, 4న విరాటపర్వం, 5న మల్లయుద్ధం, 6న కీచకవధ, 7న ఉత్తరగోగ్రహణం, 8న శ్రీకృష్ణరాయబారం, 9న అలుగు నిలుపుదల, 10న దుర్యోధన, దుశ్శాసన వధ, 11న అగ్నికుండ ప్రవేశం, 12న వసంతోత్సవం, 13న యుధిష్టర పట్టాభిషేకాలు జరుగుతాయని తెలిపారు. 21రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో దేవాదాయ శాఖ నెల్లూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ శైలేంద్రకుమార్, దేవాలయ మాజీఛైర్మెన్ కంచి వాగేశ్వరరావు, సూపరింటెండెంట్ సుధాకర్, కార్యనిర్వహణాధికారి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

నెల్లూరు జిల్లాలోని 40మద్యం దుకాణాలకు ఎక్సైజ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. మద్యం దుకాణాలను లాటరీ ద్వారా వ్యాపారులకు కేటాయించేందుకు కలెక్టర్ శ్రీకాంత్ మంగళవారం ఆమోదం తెలిపారు. గతఏడాది అబ్కారీశాఖ నిబంధనల ప్రకారం పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న 19దుకాణాలకు లాటరీ నిర్వహించినా ఎవరూ ఆసక్తి చూపలేదు. దీంతో జూలై 1 నుంచి మద్యం దుకాణాలకు రెన్యూవల్ చేయడంతో మిగిలిపోయిన 19దుకాణాలతో పాటు రెన్యూవల్‌కు రాని 32దుకాణాలకు నోటిఫికేషన్ దాఖలు చేసారు. అందులో కేవలం 11దుకాణాలకు మాత్రమే వ్యాపారులు ముందుకొచ్చారు. ఈ క్రమంలో నెల్లూరు, గూడూరు ఎక్సైజ్ జిల్లాలో మిగిలిపోయిన మద్యం దుకాణాలకు మంగళవారం నోటిఫికేషన్ జారీచేసారు. వీటికి 21వతేదీ సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 24వతేదీ ఉదయం 11గంటలకు లాటరీ నిర్వహించనున్నట్లు నెల్లూరు ఈఎస్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## మళ్లీ రెచ్చిపోతున్న దొంగలు

నెల్లూరు నగరం స్టోన్‌హౌస్‌పేట అరుణాచలంవీధిలో పువ్వాడ మోహన్‌రావు, రాధ దంపతులు నివసిస్తున్నారు. వీరికి సునీల్, కిరణ్‌కుమార్ అనే ఇద్దరు కుమారులున్నారు. వీరు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. మోహన్‌రావు నెల్లూరు సర్వోదయ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసి అయిదేళ్ల కిందట ఉద్యోగ విరమణ చేశారు. మోహన్‌రావుకు అరుణాచలం వీధిలో రెండంతస్తుల ఇల్లుంది. అందులో మూడిళ్లను బాడుగలకిచ్చి ఒక పోర్షన్‌లో వారు ఉంటున్నారు. ఇటీవల చిన్నకుమారుడు కిరణ్‌కుమార్ అమెరికా నుంచి వచ్చాడు. అతను బుధవారం తిరిగి వెళ్లిపోతుండడంతో కుటుంబసభ్యులందరూ కలసి ఆదివారం ఉదయం 11గంటల సమయంలో నగరంలోని దర్గామిట్ట శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లారు. మధ్యాహ్నం హోటల్‌లో భోంచేసి 2.15గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్నారు. ముందుగా మోహన్ రాత్రి మేడపై ఉన్న ఇంటికెళ్లాడు. ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడివుండడంతో అనుమానం వచ్చి పడకగదిలోని బీరువాను పరిశీలించాడు. బీరువాలోని నగల పెట్టెలన్నీ ఖాళీగా ఉండటంతో దొంగలు పడ్డారని గ్రహించి అక్కడే అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. తర్వాత వెనుకే వచ్చిన భార్య రాధ ఇంట్లోని పరిస్థితిని చూసి భోరున విలపించింది. 200సవర్ల బంగారు ఆభరణాలు, 20కిలోల వెండి సామాగ్రి, రూ. 2లక్షలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించి కుమారుడు కిరణ్‌కుమార్‌కు ఫోన్‌లో సమాచారాన్ని అందించింది. వెంటనే కిరణ్‌కుమార్ 100కు, రెండవనగర సిఐ కోటారెడ్డికి సమాచారం అందించారు.

సిఐ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని భారీచోరీ జరిగినట్లు నిర్ధారించుకుని జిల్లా ఎస్పీ పివియస్ రామకృష్ణ, నగర డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి, సిసియస్ సిఐ వీరాంజనేయరెడ్డి, క్లూస్‌టీం సిబ్బందికి సమాచారం అందించారు. ఎస్పీ రామకృష్ణ చోరీ జరిగిన రెండు బెడ్‌రూముల్లో క్షుణ్ణంగా పరిశీలించారు.

## బలిజ ఐక్యవేదిక కొత్త కార్యవర్గం

నెల్లూరుజిల్లా బలిజ సంఘీయుల ఐక్యవేదిక కన్వీనర్‌గా తేలపల్లి రాఘవయ్య ఎన్నికయ్యారు. నెల్లూరు నగరం సరస్వతినగర్‌లో సోమవారం ఐక్యవేదిక నాయకులు, ఐక్యవేదిక జిల్లా కమిటీ సభ్యుల వివరాలను ప్రకటించారు. ఈ ఐక్యవేదిక జిల్లా కమిటీ సభ్యులుగా సుంకర అంజనాద్రి(ఉదయగిరి), దామిశెట్టి శ్రీనివాసులు, డా॥ ప్రభాకర్ నాయుడు(కావలి), మెతుకు రాజేశ్వరి(బిట్రగుంట), గాదిరాజు భాస్కర్(కోవూరు), డి.హనుమంతరావు, అరిగెల కోదండరామయ్య, నాగిశెట్టి బాబురావు, సూరిశెట్టి గాయత్రి, అదుసుమిల్లి శ్రీలక్ష్మి(నెల్లూరు), చదలవాడ హరి(గూడూరు), ఆకుల కుభేరమణి (నాయుడుపేట), నాగిశెట్టి మురళి(సూళ్లూరుపేట), గొల్లగుంట వెంకటముని(వెంకటగిరి), గంగిశెట్టి వెంకటేశ్వర్లు(రాపూరు), నాగిశెట్టి దామోదర్(పొదలకూరు), నాగిశెట్టి శ్రీధర్(ఆత్మకూరు) ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక జిల్లా కమిటీ సభ్యులు అరిగెల కోదండరామయ్య, సూరిశెట్టి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## బిజేఎంఎం నగర నూతన కమిటీ ఎంపిక

భారతీయ జనతా మజ్దూర్ మహాసంఘ్(బిజేఎంఎం) నగర నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో జరిగింది. నెల్లూరు నగర బీజేఎంఎం అధ్యక్షుడిగా గంధం మాలకొండయ్య, నగర ప్రధానకార్యదర్శిగా పోకూరు మాధవ్, బుర్రా సురేష్‌బాబు, నగర ఉపాధ్యక్షులుగా చెన్నకేశవ సుబ్రహ్మణ్యం, బీరదవోలు కృష్ణ రమణారెడ్డి, ఎం.డి.మస్తాన్, మాదా శ్రీనివాసులు, గద్దమడుగు రమేష్, నగర కార్యదర్శులుగా ఎంబేటి శ్యాం, ఆర్.మల్లి, గున్నా మల్లికార్జున, సిరివెళ్ల సూర్య, కందుకూరు హనుమంతరావు, నగర కార్యవర్గసభ్యులుగా సురేంద్ర, ఖాజా, బాడిందుల శ్రీను, గుంట మస్తాన్‌లు నియమితులయ్యారు. బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి ఎర్రబోలు రాజేష్, బీజేపీ నగర కార్యదర్శి చిలకపాటి శ్రీనివాసులు, బీజేపీ ఎస్సీ మోర్చా నగర అధ్యక్షుడు కాయల మధు, మునునూరు సుబ్బారావు, బీజేపీ నగర కార్యవర్గసభ్యులు జయచంద్ర, శనగవరపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి హెల్పింగ్ హ్యాండ్



నెల్లూరు నగరంలోని సేవాసంస్థ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థకు ప్రముఖదాత వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి సేవా కార్యక్రమాల నిమిత్తం 50వేల చెక్‌ను ఆదివారం అందజేశారు. గతంలోనూ ఆయన ఎన్నో మంచిపనులకు భారీగా విరాళాలు ఇచ్చివుండడం విదితమే!

## ఎస్పీలకు గూడూరుతో లింకు





జిల్లాకు వరుసగా వచ్చిన ఇద్దరు ఎస్పీలను చూస్తే వీళ్లకు గూడూరు సెంటిమెంట్ ఏదో కలిసొచ్చినట్లనిపిస్తుంది. ప్రస్తుత ఎస్పీ పి.వి.ఎస్.రామకృష్ణ గతంలో గూడూరు డిఎస్పీగా పనిచేసాడు. ఆ డివిజన్ నాయకులు, ప్రజలతో ఆయనకు పరిచయాలున్నాయి. ఈయనకు ముందు బి.వి.రమణకుమార్ కూడా గూడూరు డిఎస్పీగా పనిచేసారు.

### 'దేశం' ఎస్సీసెల్‌లో

## నెల్లూరు నేతలు

తెలుగుదేశంపార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర కమిటీ జాబితాను ఆదివారం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఈ జాబితాలో నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు నాయకులకు చోటుదక్కింది. ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉదయగిరి నియోజకవర్గ ప్రాంతానికి చెందిన కాకి ప్రసాద్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా గూడూరు, సూళ్లూరుపేటల నియోజకవర్గాలకు చెందిన పాలిచర్ల రామచంద్రయ్య, ఎన్.మన్మధరావు, ప్రచారకార్యదర్శిగా కావలి నియోజకవర్గానికి చెందిన జ్యోతి బాబురావు, కార్యదర్శిగా కోవూరుకు చెందిన పోతురాజు వెంకటరమణయ్య నియమితులయ్యారు.



ఈ నెల 14న నెల్లూరు కొండాయపాలెం గేటు వద్ద గల చైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్ట్ (క్యాప్)ను సందర్శించిన విశ్రాంత ఐపిఎస్ అధికారి ఉమాపతి, జిల్లా ఎస్పీ రామకృష్ణలకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

# క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

## నెల్లూరు జిల్లా ఎస్పీ రామకృష్ణ

సింహపురి సమాచారం

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నెల్లూరు జిల్లా ఎస్పీ బివిఎస్ రామకృష్ణ సూచించారు. నెల్లూరు నగరంలోని కేఎస్‌వ్యాస్ పోలీస్‌స్కూల్లో ఆదివారం చిన్నారులకు అబ్దుల్ కలాం జీవిత చరిత్రపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన మహోన్నత వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ పోటీలో 51మంది చిన్నారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ బిఆర్ఎస్ మూర్తి, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాసరావు, పోలీస్ అధికారుల సంఘంజిల్లా అధ్యక్షుడు ఎం.ప్రసాద్ వ్యాస్‌స్కూల్ అధ్యాపకులు, చిన్నారులు పాల్గొన్నారు.

**క్యాప్ చిన్నారులకు ఆటలపోటీలు :**

నెల్లూరుజిల్లా ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో క్యాప్ చిన్నారులకు ఆదివారం నగరంలోని పోలీసపేరేడ్ గ్రౌండ్‌లో స్కిప్పింగ్, క్రికెట్, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసికోల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. పోటీతత్వంతో రాణించి జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు బాల్యం నుంచే తమకు ఇష్టమైన క్రీడల్లో శిక్షణపొంది ఉన్నతంగా రాణించి దేశానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు ఎస్పీ సతీమణి కామేశ్వరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాసరావు, ఎస్‌బీసిఐ కిశోర్‌బాబు, వసంతలక్ష్మి ఛారిటబుల్‌ట్రస్ట్ ఛైర్‌పర్సన్ టి.వసంతలక్ష్మి క్యాప్ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ - దేశం పొత్తు సిగ్గుచేటు

## కాకాణి గోవర్ధన్‌రెడ్డి



పొదలకూరు మండలం చెన్నారెడ్డిపల్లి పంచాయితీకి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్టీ మహిళ వెంకటరమణమ్మ ఈ నెల 13న వైయస్సార్సీపీ కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ కాంగ్రెస్, టిడిపిలు పంచాయితీ ఎన్నికల్లో కలిసి పనిచేయడం సిగ్గుచేటని, వైయస్సార్సీపీని లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ పథకం ప్రకారం పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తోందన్నారు. కాని రెండు పార్టీలు కలిసి పనిచేసినా పొదలకూరు మండలంలో ఐదు పంచాయితీలలో వైయస్సార్సీపీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గ్రామస్థాయిలో తమ పార్టీ ఎంత పటిష్టంగా వుందో అర్థం అవుతోందన్నారు. గ్రామస్థాయిలో వర్గ సంస్కృతిని ప్రోత్సహించి వైయస్సార్సీపీని నష్టపరచాలని కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తోందన్నారు. ఇప్పటినుంచి ఆ స్పర్థలను ఆధారం చేసుకొని అసెంబ్లీ ఎన్నికల్లో లబ్దిపొందాలని కాంగ్రెస్, టిడిపిలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. వైయస్సార్సీపీని నిలువరించడమే ఆ రెండు పార్టీల అజెండాగా కనిపిస్తోందన్నారు. పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు వేసే ఓటు జైలులో వున్న వైయస్ జగన్మోహన్‌రెడ్డిని బయటకు తీసుకొచ్చేలా చేస్తుందన్నారు.

గ్రామస్థాయిలో వైయస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలకు కొదవలేదని, పొదలకూరు మండలంలో 80శాతం పంచాయితీలు తమకేనన్నారు. కార్యక్రమంలో చెన్నారెడ్డిపల్లికి చెందిన పార్టీ నాయకులు నోటి మాలకొండారెడ్డి, వి.పెంచలరెడ్డి, వి.సుబ్బారెడ్డి, కోదూరు ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## పర్యావరణ సదస్సులో వక్తలు




నెల్లూరులోని విక్రమసింహపురి విశ్వవిద్యాలయం కళాశాల సెమినార్‌హాల్లో ఈ నెల 13 నుంచి రెండురోజుల పాటు టూరిజం మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో పర్యావరణం, గ్రామీణ పర్యాటకంపై జాతీయ సదస్సు జరిగింది. దీనిని ప్రారంభించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బి.రాజారామిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలను నియంత్రించేందుకు ప్రతిఒక్కరూ పర్యావరణంపై అవగాహన ఏర్పరచుకోవాలని, ఇటీవల జరిగిన చార్‌ధామ్ వరదల భీభత్సం పర్యావరణం, పర్యాటకం మధ్యగల సమన్వయ లోపమేనన్నారు. ప్రశాంతమైన గ్రామీణ వాతావరణాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై వుందన్నారు. పర్యావరణం, జీవనవైవిధ్యం వంటి అంశాల్లో వున్న తేడాలను గుర్తించాలని, ఉన్నతస్థాయి విద్యలో వాటి మధ్యగల సమన్వయాన్ని అధ్యయనం చేసి సమాజానికి మేలు కలిగించాలన్నారు. విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయంలో టూరిజం మేనేజ్‌మెంటును ఏర్పాటుచేసామని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ ఏ.వినోద్, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కె.నాగేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.శ్రీనివాసులురెడ్డి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ ఆచార్య పిసిరెడ్డి, టూరిజం మేనేజ్‌మెంట్ అధ్యాపకులు బిఎస్ఎన్.రాజు, ఎం.గాయత్రి, ఆర్.హిమని, ఎం.విక్రమకుమార్‌లు పాల్గొన్నారు. సదస్సులో పర్యాటకరంగంపై సావనీర్‌ను విడుదల చేసారు.

# అపరాధ రుసుం వసూలు

## స్పెషల్ డ్రైవ్‌లో 6.02లక్షల

నెల్లూరుజిల్లాలో ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు తూనికలు కొలతలశాఖ నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 23కేసులుపెట్టి 6.02లక్షల అపరాధ రుసుమును వసూలు చేసినట్లు నెల్లూరు జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. ఈ దాడుల్లో తూకం తక్కువగా ఉన్న వాటిని గుర్తించి, యంఆర్‌పి ధరలకంటే ఎక్కువగా అమ్ముతున్న వాటిని ఇతర వాటిపై కేసులు నమోదుచేసి అపరాధ రుసుమును వసూలు చేసినట్లు తెలిపారు.




# కోర్‌కమిటీ భేటీలో క్యారమ్స్ ఆడుకున్న నేతలు

గల్పిక

అది అర్ధరాత్రి... [illegible]

[illegible]

సోదా స్వప్న – [illegible]

దాశింగ్ బాబు – [illegible]

సోదా స్వప్న – [illegible]

దాశింగ్ బాబు – [illegible]

## నా కలలలిపి

చెన్ను నారాయణరావు
నెల్లూరు. 94402 02942

అజ్ఞాన తిమిరంలో అలముకొంచే
జాతి ముంగిట విశ్వాంతి విరిబోవాలి
అభిమానం ఆత్మీయతలే ఆశ్వాసనలై
అమానవీయ పోత్తిళ్ళలో... అమానుషమే
శతసహస్ర రూపాల పాపాలై... శాపాలై
మనికి భారమై... శతాత్రుధారల కుంభవృష్టి
కురుస్తున్న లోకంలో
జాతిని పెదార్లే దివ్యమంగళ తేజోమూర్తి
ఉదయించాలి
ఆదరణ రూపే అమృతహస్తం కలిపి
జనియించాలి.
మనుషులలో వసంతం వెల్లివిరియాలి
సంకీర్ణ ప్రయత్నాలు ధూమాలేమని కూలినట్లు
ఓ ఎత్తైన శిఖరాగ్రం బక్కపోలిగా నేలకొరిగేనట్లు
సకలం అంచున పయనించే మానవీయ ప్రమాణాల్లో
కలనే జీవితంగా జీవితంలో కలిసిస్తూ
పంచనా శిల్పాల వరఘట్టనల్లో
మువ్వలరెన్న లోకాన్ని పిల్వాలిపే
మహోన్నత మహాచైతన్య విలసిత జాగృతమూర్తి
నాదికావాలి
పక్కున తెగ్గుతోనే మానవీయమూర్తి ఆలింపన కావాలి
నిర్మలంగా క్షోభించే జాతికి
కన్నీరు తుడిచే ఆపన్నహస్తం కావాలి
సంక్షుభిత హృదయాల్లో
ప్రేమాంకురాలు మొలిపించే మహానంద భూమికల్లై
సుందర సుకుమార సుప్రభాతరూపం
దేదీప్యమానమై విలసిల్లాలి
ఆ సరికొత్త ముఖారవిందం కోసమే
నా ఈ అన్వేషణ
నా సంకల్పం ఓ రూపురాల్చి
నా స్వప్నానికి ఓ సుందర రూపం కోసమే
నా ఈ గవేషణ
ఆ మహోదాత్త భావనతో
స్ఫూర్తి సందేశం పంచే
సరికొత్త మానవుని కోసమే నా తపస్సు
అతని బాటలోనే నా స్వర్గం
అదే నే వరించిన
సుశ్వపూరిత కమనీయ మార్గం

## వైభవంగా శాంతిహోమం

కావలి ... [illegible] లో గల షిర్డీ సాయిబాబా మందిరం నందు 16వ తేదీ శుక్రవారం లోకకల్యాణార్థం బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో శాంతిహోమం జరిగింది. ఈ కార్యక్రమంనకు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. హోమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు ... ప్రధాన కార్యదర్శి తెలికేపల్లి శ్రీనివాసులు, బ్రాహ్మణ మహాసభ సభ్యులు ... రాజేంద్రకుమార్, ... సాయిశ్రీధర్, ... సూర్యప్రకాశరావు, ... నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## భానుచందర్ తనయుడు హీరోగా సినిమా!

చలనచిత్ర నటుడు భానుచందర్ తనయుడు జయంత్ హీరోగా తెలుగు వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు హీరో భానుచందర్ తెలిపారు. మంగళవారం ఆయన నెల్లూరు నగరంలోని ... సుబ్బారావు, శింగంశెట్టి రవిచంద్రలతో కలిసి స్థానిక మినీబైపాస్ రోడ్డులోని ... విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.ఆర్ట్స్ క్రియేషన్స్ నిర్మాత ... సుబ్బారావు మాట్లాడుతూ ... భానుచందర్ దర్శకత్వంలో కొత్త చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆగష్టు నెల చివరివారంలో నెల్లూరులోని పలుప్రాంతాల్లో ఈ చిత్రం షూటింగ్ జరుగుతుందని ... నెల్లూరు కళాకారులకు ఈ చిత్రంలో అవకాశం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ... శింగంశెట్టి మురళీమోహనరావు, ఫణీంద్ర, ... సుజాత, రాము, కౌసల్య, ... వెంకటేశ్వర్లు, ... అనిత, ... కిషోర్ పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి మహోత్సవాలు



నెల్లూరు, నగరం ట్రంకురోడ్డు గాంధీనగర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఈనెల 22వతేదీ నుండి 31వతేదీ వరకు బాబా గురుపౌర్ణమి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు మందిరం అధ్యక్షులు మన్నెం అమరనాథ్‌రెడ్డి తెలిపారు. ప్రతిరోజు ఉదయం 7.30గంటల నుండి మహాన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకాలు, సహస్రనామ పూజలు జరుగుతాయని నాలుగు పూటలా షిర్డీ హారతులు జరుగుతాయన్నారు. 27వతేదీ శనివారం సాయంత్రం 6గంటలకు పుష్పాలంకారాలతో, మంగళ వాయిద్యాలతో, సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యుద్దీపకాంతులతో బాబానగరోత్సవం బాబా మందిరం నుండి గాంధీబొమ్మ మీదుగా ట్రంకురోడ్డు, ఏసీసెంటరు మీదుగా సంతపేట, మంగపాలవీధి, చిన్నబజారు, పెద్దబజారు, బారెక్స్ మీదుగా విఆర్ కళాశాల సెంటరు అక్కడ నుండి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నుండి షిర్డీ సాయిబాబా మందిరానికి చేరుకుంటుందని తెలిపారు. 31వతేదీ బుధవారం మధ్యాహ్నం 11గంటల నుండి బాబా మందిరం వద్ద అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. 22వతేదీ నుండి 28వతేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30గంటల నుండి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆవరణంలో రామాయణ ప్రవచన సుధాకర రామాయణ సుధానిధి ... వరప్రసాద శ్రీనివాసరావుచే మహాభారతంలో అరిషడ్వర్గ కథ అంశ ... పై ఉపన్యసిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని శ్రీ బాబా వారి తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

PDF Compressor Free Version



## మేషం

అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

వృత్తివ్యాపారాలలో అభివృద్ధి వుండి ఆదాయం పెరుగుతుంది. పరిచయాలు వ్యాపకాలు పెంచుకుంటారు. ఉద్యోగులకు అధికారుల వత్తిడి, పనిభారం ఎక్కువగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా జరగక ఆటంకాలు కలగడం వలన టెన్షన్ ఉంటుంది. స్థిరాస్థుల వ్యవహారాలు, కోర్టు వ్యవహారాలు సామరస్య పూర్వకంగా పరిష్కరించుతారు.

## వృషభం

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర్ష1, 2పాదాలు

ఈ రాశి వారికి ఆదాయం పెరిగినా ఏదో విధంగా అదనపు ఖర్చులుంటాయి. దూరప్రయాణాలు చేయడం, బంధుమిత్రులను కలుసుకోవడం జరుగుతుంది. కుటుంబ సౌఖ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పను లందు అనుకూలత, బ్యాంకు ఋణాలు లభిస్తాయి. వృత్తి నిర్వహణలో విశ్రాంతి ఉండదు. వ్యాపారపరంగా పెట్టుబడులకు ఆఫర్లు లభించగలవు.

## మిథునం

మృగశిర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

స్వయంకృషి, తెలివితేటలతో అనుకున్నది సాధిస్తారు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూల కాలం. నిలబడిపోయిన పనులు, ఏర్పడిన ఇబ్బందులు సర్దుకొంటాయి. వ్యాపార వర్గాలకు పెట్టుబడి అవకాశాలు అందగలవు. ఆదాయంకు తగిన ఖర్చులుంటాయి. విద్యా వివాహ విషయాలలో బిడ్డల యందు శ్రద్ధ చూపుతారు.

## కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

ప్రభుత్వ పరంగా అనుమతులు, కాంట్రాక్టులు అనుమతులు, బ్యాంకు ఋణాలు ఆలస్యం కాగలవు. వ్యవహారాలలో అలసత్వం వహించవద్దు. వ్యాపారవృద్ధికి వృత్తిపరంగా అభివృద్ధికి క్రొత్త ప్రణాళికలు ఆచరణలో పెడతారు. ఈ వారం ఆదాయవ్యయాలు సరిపోతుంటాయి. స్థిరాస్తులు, పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకొంటారు. అనుకున్న పనులు మెలిబడుతుంటాయి.

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వ్యాపార వర్గాలకు పెట్టుబడి అవకాశాలు లభించగలవు. శుభకార్య ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తారు. వృత్తి ఉద్యోగాలలో మంచి అభివృద్ధి, అవకాశాలు గుర్తింపు గౌరవాలు లభిస్తాయి. సభలు, సమావేశాలలో మీ మాటకు విలువ ఉంటుంది. అనుకున్న పనులకు క్రమపడి నెరవేర్చుకొంటారు. ఆదాయం బాగుంటుంది. గృహ, వస్తు, వాహన రిపేర్లుండవచ్చును.

## కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఉద్యోగులకు బాధ్యతలు పెరగడం, అధికారులకు స్థానచలనముంటుంది. షేర్లు, విక్రయాలు లభిస్తాయి. పరిస్థితులను బట్టి అందరితో సర్దుకొనిపోవాలి. ఏ విషయాన్ని తెగేదాకా లాగవద్దు. అనుకున్న పనులు హడావుడిగా పూర్తి చేస్తారు. వృత్తి ఉపాధిపథకాలలో రాణిస్తారు. కాంట్రాక్టర్లకు బిల్డర్లకు కొత్త అవకాశాలు దొరుకుతాయి. ఉద్యోగప్రయత్నాలలో అనుకూలత బాగుంటుంది.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 19.07.2013 నుండి
తేది. 25.07.2013 వరకు

ఈ వారం మేషంలో కేతువు, మిథునంలో కుజబుధ గురువులు, సింహంలో శుక్రుడు, కర్కాటకంలో రవి. తులలో శనిరాహువులు, వృశ్చికధనుర్మకర కుంభ రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

### పంచాంగము:

తేది 22 సోమవారము ఆషాఢపూర్ణిమ

తేది 19 శుక్రవారం తొలిఏకాదశి
(వ్యాసపూర్ణిమ)

ముహూర్తములు లేవు

### ఆషాడమాస శుక్ల పక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 19 | శుక్ర | ఏకాదశి | ఉ॥గం.10.0వ॥ |
| తేది. 20 | శని | ద్వాదశి | ఉ॥గం. 7.40వ॥ |
| | పిదప | త్రయోదశి | రా॥గం.5.14వ॥ |
| తేది. 21 | ఆది | చతుర్దశి | రా॥గం. 2.45వ॥ |
| తేది. 22 | సోమ | పూర్ణిమ | రా॥గం. 12.16వ॥ |

### ఆషాడమాస కృష్ణ పక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 23 | మంగళ | పాడ్యమి | రా॥గం. 10.22వ॥ |
| తేది. 24 | బుధ | విదియ | రా॥గం.7.50వ॥ |
| తేది. 25 | గురు | తదియ | సా॥గం.6.2వ॥ |

## తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

అనుకున్న పనులు టెన్షన్‌తో జరుగుతుంటాయి. బిడ్డల విద్యా, వివాహ విషయాలపై శ్రద్ధ చూపుతారు. షేర్లు లాభాలనిస్తాయి. ఆర్థిక వనరులు బాగున్నా ఖర్చులను అదుపులో ఉంచడం కష్టమౌతుంది. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుండి కొత్త పెట్టుబడులు పెడతారు. హామీలు ఇతరులకు ఇవ్వడం, పెద్దమొత్తాలలో అప్పులివ్వడం చేయడం తగదు.

## వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

అనవసర విషయాలలో డబ్బుపెట్టి నష్ట పడవలసి వస్తుంది. అవసరాలు, చెల్లింపులు వాయిదా వేసికొంటారు. చిన్నచిన్న కుటుంబసమస్యలు, బంధుమిత్రులతో విభేదాలుండవచ్చును. తొందరపాటు నిర్ణయాలు చేయవద్దు. కోపం పట్టుదల తగ్గించుకొంటే మంచిది. కాంట్రాక్టులు, ఉమ్మడి వెంచర్లు జరిపేవారు, బిల్డర్స్‌కు అనుకూల సమయం. మంచి ఆర్థికావకాశాలు చేజారిపోవచ్చును.

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

గృహ, వాహన వస్తు రిపేర్లుంటాయి. ఆర్థిక విషయాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం. బిడ్డల విద్యా వివాహ విషయాలపై శ్రద్ధ చూపుతారు. నూతన పెట్టుబడులు ఉమ్మడి వ్యాపారాలకు అనుకూలము. వ్యాపార పారిశ్రామిక రంగాల వారికి ఆదాయం పెరుగుతుంది. చిన్నవ్యాపారులు కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

## మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

అనుకున్న పనులను త్వరత్వరగా పూర్తి చేస్తారు. విద్యాపరమైన ఖర్చులు, వైద్యపరమైన ఖర్చులు ఎక్కువగా వుంటాయి. రాజకీయవర్గాలకు ఒడుదుడుకులుంటాయి. నిర్ణయాలు మంచివి తీసికొన్నా ఫలితమివ్వడానికి సమయం పడుతుంది. వ్యాపార లావాదేవీలందు జాగ్రత్త అవసరం. వ్యాపార అవకాశాలు చేజారవచ్చును. ముందుగా పెట్టిన పెట్టుబడుల మీద లాభాలుంటాయి.

## కుంభం

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

ఉద్యోగ ప్రయత్నాలలో జాగ్రత్తగా ఇంటర్వ్యూలు చేయండి. షేర్లు ఒడుదుడుకుల మధ్య సాగుతాయి. ఇంటి రిపేర్లు, వస్తు వాహన రిపేర్లుంటాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికి కష్టపడతారు. ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తులు, గృహోపకరణాలు, యంత్రాలు, ఆభరణాల వంటివి సమకూర్చుకునే ప్రయత్నాలుంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్థి వివాదాలు పరిష్కారము కావచ్చును.

## మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బిడ్డల విద్యా వివాహ ఉద్యోగ విషయాలపై శ్రద్ధ చూపుతారు. శుభకార్య నిర్ణయాలు జరిగే అవకాశముంది. కార్య నిర్వహణ సామర్థ్యం వల్ల సొసైటీలో గుర్తింపు గౌరవాలు పొందుతారు. స్థిరాస్తుల నుండి ఆదాయం అందుతుంది. వృత్తి వ్యాపార పరిశ్రమల రంగాల వారికి ఆర్థికస్థితి అనుకూలించి ఆదాయం పెరుగుతుంది.

# వెంకయ్యస్వామి సన్నిధిలో కన్నా

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆదివారం గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమాన్ని సందర్శించారు. నెల్లూరు నుంచి మంత్రి ఆశ్రమానికి వచ్చి వెంకయ్యస్వామి సమాధిని దర్శించుకున్నారు. ఆశ్రమ ఈఓ బాలసుబ్రహ్మణ్యం మంత్రికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు మంత్రి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# నాయుడుపేటలో షకీల



నెల్లూరుజిల్లా నాయుడుపేట అమరా గార్డెన్‌లో ఆదివారం సినీనటి షేక్ షకీల హల్‌చల్ చేశారు. షకీలాను చూడడానికి జనం ఎగబడ్డారు. స్థానిక అమరాగార్డెన్‌కు చెందిన రఫీ నివాసానికి ఆమె వచ్చారు. షకీలా వచ్చిందనే ప్రచారం బయటకు రావడంతో జనం గుంపులుగుంపులుగా చేరుకుని ఆమెతో ఫోటోలు దిగి ఆటోగ్రాఫులు తీసుకున్నారు. ఈ సందర్భంగా షకీల విలేకర్లతో మాట్లాడుతూ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో 12చిత్రాల్లో నటిస్తున్నట్లు తెలిపారు. తడ మండలం వేనాడు దర్గా దర్శనానికి వచ్చినట్లుగా తెలిపారు.

# రిటైర్డ్ హోంగార్డుకు సన్మానం



నెల్లూరుజిల్లా హోంగార్డు యూనిట్‌లో హోంగార్డుగా పనిచేస్తూ గతనెల 30వతేదీన పదవీవిరమణ చేసిన వి.పార్వతమ్మను సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్ర మెమోరియల్ కాన్ఫరెన్స్ హాల్లో నెల్లూరుజిల్లా ఎస్పీ పివీయస్ రామకృష్ణ సత్కరించారు. హోంగార్డులందరూ ఇచ్చిన ఒక్కరోజు వేతనం(200) తాలూకు మొత్తం 1.09లక్షల చెక్కును పార్వతమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా హోంగార్డ్సు డిఎస్పీ సూరిబాబు మాట్లాడుతూ పదవీవిరమణ పొందిన సిబ్బంది సహాయార్థం హోంగార్డులంతా ఒక్కరోజు వేతనాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్సు ఆర్‌ఐ కెజెఎం చిరంజీవి ఆర్‌ఎస్‌ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయం ఏఓగా

# రాజశేఖర్

నెల్లూరుజిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనాధికారి(ఏఓ)గా డి.రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాజశేఖర్ వైయస్సార్ కడప జిల్లాలో పని చేస్తూ పదోన్నతిపై నెల్లూరు వచ్చారు. గతంలో ఇక్కడ ఏఓగా పనిచేసిన యస్. విజయకుమార్ ఈ ఏడాది మే 31వ తేదీన పదవీవిరమణ చేశారు. అప్పటినుంచి నెల్లూరురూరల్ డీఎస్పీ కె.బాలవెంకటేశ్వర రావు ఇన్‌ఛార్జ్ ఏఓగా వ్యవహరిస్తున్నారు.

ఆయన సోమవారం రాజశేఖర్‌కు బాధ్యతలు అప్పగించారు. అనంతరం రాజశేఖర్ ఎస్పీ పివియస్ రామకృష్ణ, ఏఆర్ అదనపు ఎస్పీ బిఆర్‌ఎస్‌మూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు.




## పెళ్లి సంబంధాలు

### వధువు కావలెను



### వరుడు కావలెను

1. 1983 అక్టోబర్ 17 జననం. ఎత్తు 5'10". చదువు బిటెక్., యం.బి.ఏ(ఫైనాన్స్), బి.ఇ(ఇ.సి.ఇ). ఉద్యోగం హెచ్.యస్.బి.సి (బ్యాంకు) గ్లోబల్ బ్యాంకింగ్, చెన్నై. జీతం నెలకురూ.70.000/-. ఆస్తివాటా 15కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
2. 1979 జనవరి 15 జననం. ఎత్తు 5'10". చదువు యం.బి.బి.యస్(రామచంద్ర మెడికల్ కాలేజి, చెన్నై), యం.యస్(ఆర్థో) దక్కన్ మెడికల్ కాలేజి, హైదరాబాద్. ఆస్తి విలువ రూ.7కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
3. 1985 జనవరి 10 జననం. ఎత్తు 5'10". చదువు బి.టెక్(ఇసిఇ), హైదరాబాద్. ఉద్యోగం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. కంపెనీ టెక్నోబ్రెయిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్. జీతం నెలకు రూ.30.000/-. ఉన్నతమైన రెడ్డి వ్యవసాయ కుటుంబం. స్వస్థలం నెల్లూరు జిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
4. 1983సెప్టెంబర్ 25 జననం. ఎత్తు 5'10". చదువు బి.టెక్(ఐటి). యం.బి.ఏ(అమెరికా). వ్యాపారం కన్సల్టెంట్, యస్.ఆర్.నగర్. ఆస్తి విలువ రూ.30కోట్లు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా.
5. 1980 ఫిబ్రవరి 20 జననం. ఎత్తు 5'10". చదువు బి.ఇ యం.యస్(కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్). వ్యాపారం - కాంట్రాక్ట్స్ ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం హైదరాబాద్. ఆస్తి వాటా రూ.15కోట్లు.
6. 1985 డిసెంబర్ 23 జననం. ఎత్తు 5'8". చదువు యం.బి.బి.యస్.(చెన్నై). ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం చిత్తూరుజిల్లా. ఆస్తి విలువ 2కోట్లు.
7. 1986 జూలై 31 జననం. ఎత్తు 5'6". చదువు బి.ఏ. ఆస్తి విలువ 1కోటి. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. స్వస్థలం కడపజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.
8. 1986 డిసెంబరు 31 జననం. ఎత్తు 5'6". చదువు యం.సి.ఏ, నిట్(కాలికట్). ఉద్యోగం సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఉద్యోగం యం.సి.అఫీ ఆంటీవైరస్ ఇండియా ప్రై.లిమిటెడ్, బెంగుళూరు. ఉన్నతమైన రెడ్డి మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం. జీతం నెలకు రూ.75,000/-. ఆస్తివాటా 25లక్షలు.
9. 1980 ఏప్రిల్ 28 జననం. ఎత్తు 5'4". చదువు యం.బి.బి.యస్(కాకతీయ మెడికల్ కాలేజి), వరంగల్ సర్టిఫికేట్ కోర్సు కార్డియోథొరాసిక్ ఎమర్జెన్సీ(అపోలో, హైదరాబాద్). స్వస్థలం చిత్తూరుజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్. ఆస్తి విలువ 1కోటి. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం.
10. 1987 ఫిబ్రవరి 14 జననం. ఎత్తు 5'4". చదువు బిటెక్(ఇఇఇ). బి.వి.ఆర్. ఐటి కాలేజ్(హైదరాబాద్). ఉద్యోగం వెరిజోన్, హైదరాబాద్. "అనలిస్ట్". జీతం నెలకు రూ.60,000/-. ఆస్తి విలువ 20లక్షలు. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. స్వస్థలం నెల్లూరుజిల్లా. ప్రస్తుత నివాసం హైదరాబాద్.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413. పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
ఫోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



# కలిసుంటేనే అభివృద్ధి



రాష్ట్రం సమైక్యంగా ఉంటేనే త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. 18వ తేదీ గురువారం నెల్లూరులోని తన ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగితే ఇరు ప్రాంతాలు కూడా నష్టపోతాయన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటు వల్ల ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయో చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలలో పరిస్థితులను చూస్తే అర్థమవుతుందన్నారు. తెలంగాణపై ఒకరోజులో నిర్ణయం తీసుకోలేరని, యూపిఏ భాగస్వామ్య పక్షాలన్నింటితోనూ చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి వుందన్నారు. పంచాయితీ ఎన్నికలలో తెలంగాణపై నిర్ణయం వెలువడే అవకాశం లేదని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి పరంగా తెలంగాణ వెనుకబడిందన్న వాదనలో పసలేదని, ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక అన్ని ప్రభుత్వాలు కూడా తెలంగాణ అభివృద్ధికే మొదటి ప్రాధాన్యతనిచ్చాయన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతమేదైనా వుందంటే అది రాయలసీమేనని మంత్రి పేర్కొన్నారు.

పంచాయితీ ఎన్నికల గురించి మాట్లాడుతూ ఏకగ్రీవం అయిన పంచాయితీలలో అధికస్థానాలు కాంగ్రెస్ మద్దతుదారులవేనన్నారు. రేపు ఎన్నికలు జరిగే పంచాయితీలలో కూడా ఎక్కువస్థానాలు తామే గెలవనున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలలోనూ కాంగ్రెస్ గెలవబోతుందని, కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి వెళుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితే రాష్ట్రానికి 1400కోట్ల 13వ ఆర్థిక సంఘం నిధులతో పాటు స్టేట్‌ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు కూడా వస్తాయని చెప్పారు.

# నాణ్యతగా భవనాలు కట్టండి

నెల్లూరు జిల్లా సోమశిలలో 4కోట్లతో గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం జరుగుతున్న పనులను బుధవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన డిజైన్ల ప్రకారమే భవన నిర్మాణాలు చేపట్టాలని, ఇష్టానుసారంగా డిజైన్లు మారిస్తే సహించేదిలేదన్నారు. డిజైన్‌కు విరుద్ధంగా వెంటిలేటర్లు పెట్టడం, పిల్లర్లు నాసిరకంగా ఉండడంతో ఐటీడీఏ ఈఈ గోపికృష్ణపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లులో కోత విధించాలని ఆదేశించారు. అనంతరం సోమశిల జలాశయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ ఎస్ఈ రవిశంకర్, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన హంగులతో... యష్‌పార్క్ హోటల్



నెల్లూరులో మరో మూడునక్షత్రాల ఆతిథ్య నిలయం అందుబాటులోకి వచ్చింది. ఆర్టీసి బస్టాండ్‌కు అతి సమీపంగా శోభన్‌నగర్‌లో "యష్‌పార్క్" హోటల్‌ను బీజేపీ జాతీయ నాయకుడు ముప్పవరపు వెంకయ్యనాయుడు జూలై 15వ తేదీ సోమవారం ప్రారంభించారు. నెల్లూరు నగర, రూరల్ శాసనసభ్యులు శ్రీధరకృష్ణారెడ్డి, వివేకానందరెడ్డిలతో పాటు మాజీమేయర్ భానుశ్రీలు అతిథులుగా పాల్గొని హోటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. నగరానికి చెందిన వివిధ పార్టీల రాజకీయప్రముఖులు, వ్యాపారవేత్తలు, పలు రంగాల ప్రముఖులు 'యష్‌పార్క్' ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని హోటల్ సారథి చంద్రశేఖర్‌రాజుకి శుభాకాంక్షలందించారు.







Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.